విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జెరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 120 | శనివారం 29. 8. 2026 | ఎడిటర్: జెరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

## ఇంకో పాతికేళ్లు ఇలానే

**యధావిధిగా లోక్‌సభ నియోజక వర్గాలు**

**ప్రస్తుత సీట్ల మేరకు 33శాతం మహిళా రిజర్వేషన్లు**

**ప్రధాని మోడీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ**

**తక్షణం అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్**



ఢిల్లీ (తెలంగాణ వాణి) లోక్‌సభ నియోజక వర్గాలను యధావిధిగా కొనసాగిస్తూ, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే డిలిమిటేషన్‌పై వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి, రు ఏమనుకుంటున్నారో చర్చించాలని కూడా అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉండాలని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్‌కు సంబంధించిన సవరించిన బిల్లును మళ్లీ ప్రవేశపెట్టనున్నారనే వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ మిగతా 2లో..

## పెళ్లంటే పరస్పర గౌరవంతో బతికే బంధం

**భార్యపై భర్త ఆధిపత్యం చెలాయించడం కుదరదు**

**పెళ్లి చేసుకున్నంత మాత్రాన భార్య బానిస కాదు**

**కర్ణాటక హైకోర్టు సంచలన వ్యాఖ్యలు**



ఢిల్లీ (తెలంగాణ వాణి) వివాహ బంధంలో భార్యపై భర్త ఆధిపత్యం చెలాయించకూడదని కర్ణాటక హైకోర్టు స్పష్టం చేసింది. పెళ్లి చేసుకున్నంత మాత్రాన భార్య ఇంటి పనులు చేయాలి, అత్తమామలను తప్పనిసరిగా చూసుకోవాలి. పుట్టింటికి వెళ్లాలంటే భర్త అనుమతి తీసుకోవాలనే నిబంధన ఏదీ లేదని పేర్కొంది. వివాహం అంటే పరస్పర గౌరవం, నమ్మకం, సమానత్వంతో కొనసాగాల్సిన బంధమని కోర్టు వ్యాఖ్యానించింది. జస్టిస్ చిల్లకూరు సుమలత ధర్మాసనం ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళల వ్యక్తిగత స్వేచ్ఛ, ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన అవసరాన్ని మిగతా 2లో..



## ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లకు మోదీ

- ఈ నెల 29 నుంచి సెప్టెంబరు 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లలో మోదీ పర్యటన
- ఎస్‌సీవో సదస్సులో పాల్గొని, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ
- ఈ భేటీలో ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను నేతలిద్దరూ సమగ్రంగా సమీక్ష
- 2017 నుంచి భారత్ పూర్తిస్థాయి సభ్య దేశంగా ఉన్న ఈ శిఖరాగ్ర సదస్సు

# ప్రైవేటు పాఠశాలలకు అడ్డదిడ్డంగా అనుమతులు

- **కనీస వసతులు లేకుండానే ప్రైవేటు విద్య సంస్థల నిర్వహణ**
- **విచ్చలవిడిగా ఫీజుల వసూళ్లు!**

**ఉమ్మడి నిజామాబాద్ ఆగస్టు 28 టీ.ఎన్ రమేష్ (తెలంగాణ వాణి స్పెషల్ కరస్పాండెంట్)**



ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి ఉభయ జిల్లాలలో, విద్యాశాఖ అధికారులు అడ్డదిడ్డంగా నూతన ప్రైవేటు పాఠశాలల నిర్వహణకు, అనుమతిస్తుండడంతో, ప్రతి సంవత్సరం సాధారణ పాఠశాలలు మొదలు, కార్పొరేట్ స్థాయి పాఠశాలల వరకు, పుట్టగొడుగుల్ల పుట్టుకొస్తున్నాయి. జీవో ఎంఎస్ 01-1994, జీవో ఎంఎస్ నెంబర్: 42(2010) -ప్రొసీడింగ్ నెంబర్: 780 (2013) ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థలు నెలకొల్పే యజమాన్యాలు, విద్యాశాఖ నుంచి అనుమతి పొందే ముందు, ప్రైవేటు యజమాన్యం సొంత భవనాన్ని కలిగి ఉన్నాయా, లేక అద్దె భవనాల్లో నిర్వహణ జరుపుతారా అనే విషయాన్ని అధికారులు దర్యాప్తు చేసి తెలుసుకోవాల్సిం ఉంది. ప్రైవేటు పాఠశాల నిర్వహణకు విద్యార్థుల మానసిక, శారీరక ఎదుగుదలతో పాటు, క్రీడా నైపుణ్యం కొరకు, అనుమతి కోరుతున్న ప్రైవేటు పాఠశాలకు, చుట్టూ ఖాళీ స్థలం ఉన్నదా? కాలి స్థలం ఉంటే గనక ప్రహరీ గోడ ఉన్నదా? ఏదైనా ప్రమాదం సంభవిస్తే ఫైర్ సేఫ్టీ ఉన్నదా? సంబంధిత వైర్ శాఖ నుండి అనుమతులు ఉన్నాయా? విద్యార్థులు జనరల్ నాలెడ్జ్ పెంపొందించుకునే విధంగా, ప్రైవేటు పాఠశాల లో గ్రంథాలయం ఉన్నదా? క్రీడా పరికరాలు ఉన్నాయా? అనే విషయాలను విద్యాశాఖ అధికారులు రూఢీ చేసుకున్న తర్వాత అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. ఇది విద్యా హక్కు చట్టం చెబుతున్న మాట. కానీ విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులని దోపిడీకి గురి చేస్తూ, జీవో ఎంఎస్ సెక్షన్ 1(సి) చట్టాన్ని కాలరాస్తూ ప్రైవేటు విద్యాసంస్థలు, కార్పొరేట్ విద్యాసంస్థలు పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ, స్కూల్ యూనిఫామ్ లు సదరు పాఠశాలలో అధిక ధరలకు అమ్మకాలు జరుపుతూ తల్లిదండ్రులని దోపిడీకి గురి చేయడం పట్ల, విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తని విధంగా ప్రవర్తిస్తున్నారు. అని నిజామాబాద్ ఉభయ జిల్లాల ప్రజలు విమర్శిస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించే ప్రైవేటు పాఠశాలను, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు చేపట్టవలసిన విద్యాశాఖ అధికారులు ప్రైవేటు యజమాన్యంతో కుమ్మక్కై, నిబంధనలను గాలికొదిలేస్తున్నారని విద్యార్థి సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనలు నిర్వహిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ ధన దాహంతో, విద్యా శాఖలోని అధికారుల తీరు మారడం లేదు. అధికారులు, సమాజ శ్రేయస్సుకై, విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి కేంద్రీకరించి, దోపిడీ చేస్తున్న, సదరు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వాలు, న్యాయస్థానాలు ఎన్ని రకాల చట్టాలు చేసిన, ప్రైవేట్ యజమాన్యం మాత్రం అధికారుల రూపంలో చట్టాలను తమ చుట్టాలుగా మలుచుకుంటూ, విద్యా వ్యాపారానికి వత్తాసు పలకడం, ఉభయ జిల్లాల ప్రజలకు మింగుడు పడడం లేదు. క్యాపిటలిస్టులు విద్యా వ్యాపారంలో అడుగుపెట్టి, విద్యాసేవను, వ్యాపారంగా మార్చేసి, ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులను వసూలు చేస్తూన్నురని ఉభయ జిల్లాలలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. చట్టాలను ఉల్లంఘించే ప్రైవేటు పాఠశాలలు, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు చేపట్టవలసిన విద్యాశాఖ అధికారులు, ప్రైవేటు సంస్థల యజమాన్యాలతో కుమ్మక్కవ్వడం తీవ్ర దుమారం రేపుతోంది. ఏప్రిల్ మే మాసాలు వచ్చేసరికి, నూతనంగా పుట్టుకొచ్చే ప్రైవేటు సంస్థలు, విద్యాశాఖ అధికారుల జేబులు నింపుతున్నాయనే అపవాదు సైతం ప్రజల నుండి వినిపిస్తున్నది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్ది, సామాన్యులకు విద్యను అందించాలని, ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, అధికారుల తీరుతో ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతూ, ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. పాఠశాలలో చేర్చుకునే ముందు ప్రైవేటు యజమాన్యాలు చెప్పే ఫీజులు ఒకలా ఉంటే, పాఠశాలలో విద్యార్థులను చేర్పించిన తర్వాత, పాఠ్య పుస్తకాల పేరుతో స్టేషనరీ పేరుతో స్కూల్ యూనిఫాంలో పేరుతో ఫీజుల కంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని సామాన్య మధ్యతరగతి ప్రజలు వాపోతున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడి పై నిక్కచ్చితమైన విచారణ జరిపి ప్రైవేటు పాఠశాలల దోపిడికి కళ్లెం వేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తూన్నరు. మండల స్థాయి విద్యాధికారి తో పాటు, జిల్లాస్థాయి విద్యాధికారుల వరకు కాసులకు ఆశపడుతున్నారే తప్ప విద్యార్థుల జీవితంపై వారి భవిష్యత్తుపై ఎలాంటి సోయి లేదనే విమర్శలు ఉభయ జిల్లాల ప్రజల నుంచి, ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఇకనైనా విద్యాశాఖ అధికారుల తీరుపై (లంచ అవతారులపై) జిల్లా కలెక్టర్ తో పాటు, అవినీతి నిరోధక శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఉభయ జిల్లాల ప్రజలు కోరుతున్నారు.

## డ్యూటీలో తమ్ముడు.. బస్సు ఆపి రాఖీ కట్టిన అక్క



రాఖీ పండుగ గొప్పతనాన్ని చాటే అపురూప ఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో శుక్రవారం చోటుచేసుకుంది. విధి నిర్వహణలో ఉన్న తమ్ముడికి బస్సును ఆపి అక్క రాఖీ కట్టిన సంఘటన పలువురిని ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళితే.. మెండ రాజు గోదావరిఖని డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహి స్తున్నారు. రాఖీ పండుగ సందర్భంగా సెలవు దొరకకపోవడంతో శుక్రవారం కూడా డ్యూటీలో ఉన్నారు. అయితే తమ్ముడిపై ఉన్న ప్రేమతో రాఖీ కట్టాలని భావించిన ఆయన సోదరి తమ్మనవేణి స్వప్న.. గోదావరిఖని నుంచి హైదరాబాద్‌కు వస్తున్న బస్సును రేణికుంటలో ఆపించారు. అనంతరం విధుల్లో ఉన్న తమ్ముడు రాజుకు రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించారు. తోబుట్టువుల మధ్య ఉన్న ఆప్యాయతను చూసిన ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

## బ్రహ్మపుత్రపై చైనా డ్యాం

**ప్రకృతి విలయానికి నాంది**

**చైనా డ్యామ్‌తో భారత్‌కు ముప్పే**

**నేపాల్ విలయంతో భారత్‌కు హెచ్చరిక**



న్యూఢిల్లీ, (తెలంగాణ వాణి) నేపాల్ విలయం తర్వాత ఇప్పుడు భారత్‌కూ ఇలాంటి ముప్పే పొంచి ఉందన్న హెచ్చరికలు వస్తున్నాయి. అయితే అది చైనా వల్లనే అని తెలుస్తోంది. బ్రహ్మపుత్రపై చైనా నిర్మిస్తున్న భారీ డ్యామే. బీజింగ్‌తో మనకు నదీజల వివాద పరిష్కార ఒప్పందాలు, యంత్రాంగం లేవు. బ్రహ్మపుత్రలో ప్రవాహ హెచ్చుతగ్గులు, మిగతా 2లో..

## పండుగ పూట ఆర్టీసీ ప్రయాణికుల జేబులు గుల్ల

- **టీఆర్‌ఎస్ చీఫ్ కవిత ఎక్స్ వేదికగా మండిపాటు**
- **జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు సూపర్ లగ్జరీ ఛార్జీ రూ. 300 ఉండగా**
- **ఒకేసారి రూ.వంద పెంచేశారని ఆగ్రహం**
- **ప్రయాణికుల గురించి ప్రభుత్వం ఆలోచించాలి**



హైదరాబాద్ తెలంగాణ వాణి)
రాఖీ పండుగ పూట ఆర్టీసీ ప్రయాణికుల జేబులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుల్ల చేస్తోందని టీఆర్‌ఎస్ చీఫ్ కవిత ఎక్స్ వేదికగా మండిపడ్డారు. రాఖీ పండుగ రద్దీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బస్ ఛార్జీలు అమాంతం పెంచేసిందని పేర్కొన్నారు. సాధారణ రోజుల్లో జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు సూపర్ లగ్జరీ ఛార్జీ రూ. 300 ఉండగా ఒకేసారి రూ.వంద పెంచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పండుగ వేళ బస్ ఛార్జీలను పెంచి ప్రయాణికులపై భారం మోపడం సరికాదని పేర్కొన్నారు. పండుగ రద్దీ పేరుతో ప్రయాణికుల జేబులు గుల్ల చేసే ప్రయత్నాలు మానుకోవాలని హితవుపలికారు. కవిత షేర్ చేసిన వీడియో ఓ ప్రయాణికులు టికెట్ ధరలు పెంచడంపై ఆవేదన వ్యక్తం చేశాడు. హైదరాబాద్ జేబీఎస్ నుండి తాను కరీంనగర్ వెళుతున్నానని చెప్పారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లలో ఫ్లాట్లకు లాటరీ
- మొదటి దఫాలో 7,350 ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు అందజేత
- కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లక్కీడ్రా
- పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రూ. వందల కోట్లు ధర పలికే భూముల్లోనూ ఇళ్లు
- మొదటివిడతలో కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులందరికీ ఇళ్లు ఇచ్చాం
- మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేస్తాం
- 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు పూర్తి
- రెండు, మూడు రోజుల్లో టవర్ల నిర్మాణం ప్రారంభిస్తాం
- ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయట్లేదు
- పదేళ్ల తర్వాత ఇంటిని అమ్ముకునే హక్కు లబ్ధిదారులకు ఉండదు





## తెలంగాణ క్రైమ్ గ్రాఫ్: సైబర్, తీవ్ర నేరాల్లో ఊరట..

హైదరాబాద్ తెలంగాణ వాణి)
నేరాల దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులను ఆదేశించారు. నేరాల సమీక్షను కేవలం గణాంకాలకే పరిమితం చేయకుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానం, దర్యాప్తు తీరు, కేసుల పరిష్కారాన్ని లోతుగా విశ్లేషించాలని అన్ని యూనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన అర్ధవార్షిక వార్షిక నేర సమీక్ష సమావేశం డీజీపీ అన్ని యూనిట్ల పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇటీవలి కాలంలో సీసీటీఎన్ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడం మూలంగా గతంలో 70--80 శాతంగా ఉన్న సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేట్.. అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో 96 శాతానికి చేరడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే క్రైమ్ రివ్యూ సమావేశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని డీజీపీ సూచించారు. క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక విధానాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రొఫెషనల్ స్టాండర్డ్స్‌ను పాటించడాన్ని అధికారులు పోటీగా తీసుకోవాలని అన్నారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని ఆదేశించారు.



## ప్రకృతి కన్నెర్రకు 300 మంది భారతీయుల గల్లంతు

**175కు పెరిగిన మృతుల సంఖ్య**

**సహాయక చర్యలకు అనుమతి కోరిన జగ్గీవాసుదేవ్**

ఖాట్మండ్, ఆగస్ట్ 27: నేపాల్ ప్రకృతి విలయంలో గల్లంతైనవారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఈ జలప్రళయంలో 300 మంది వరకు భారతీయులు కొట్టుకుపోయినట్లు నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ గురువారం వెల్లడించారు. ఈ విషాదంలో మృతుల సంఖ్య 175కు పెరిగింది. నేపాల్‌లోని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటన ప్రకారం.. మిగతా 2లో..



## సీఎంకు రాఖీ కట్టిన మంత్రి కొండా సురేఖ

- రక్షా బంధన్ సందర్భంగా ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన కొండా
- సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా.
- నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను.
- ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది.

హైదరాబాద్: రక్షా బంధన్ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, సీతక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు. సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన తర్వాత.. ఆమె నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. "సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఆయనకు ఇవ్వాలని దేవుడిని కోరుకున్నా.

## 1.3 కిలోల గంజాయి పట్టివేత.. విద్యార్థి అరెస్ట్



**తిమ్మాపూర్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్‌లో పోలీసులు 1.3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఓ విద్యార్థిని అరెస్టు చేశారు. ఎస్ఐ అన్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం పక్కా సమాచారంతో తనిఖీలు చేపట్టి గంజాయిని పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. పెద్దపల్లికి చెందిన బండి సాయిచరణ్ (23)ను అరెస్టు చేయగా, అతడు బీకాం కంప్యూటర్ సైన్స్ ఫైనల్ ఇయర్ చదువుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ వ్యవహారంలో లక్సెట్టిపేట, మంచిర్యాల ప్రాంతాలకు చెందిన మ్యాదరి శశి అలియాస్ బ్రౌన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఆయన కోసం గాలింపు కొనసాగుతోందని పోలీసులు పేర్కొన్నారు.

## తండా రోడ్లను తలపిస్తున్న రామవరం రహదారులు

- గుంతలమయంగా మారిన రోడ్లు.. ప్రమాదాలకు అవకాశం
- తక్షణమే మరమ్మతులు చేపట్టాలి: బీఎంఎస్ నేత మొగిలిపాక రవి



**కొత్తగూడెం, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
సింగరేణి కార్మిక ప్రాంతమైన రామవరంలోని రహదారులు గుంతలమయంగా మారి అధ్వానంగా ఉన్నాయని కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ మొగిలిపాక రవి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో రోడ్ల దుస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. రహదారులపై పెద్ద గుంతలు, పగుళ్లు ఏర్పడటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాత్రివేళ గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వర్షాలు కురిసినప్పుడు గుంతల్లో నీరు నిలిచి పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని పేర్కొన్నారు. రోడ్ల సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే రహదారుల మరమ్మతులు చేపట్టాలని మొగిలిపాక రవి డిమాండ్ చేశారు.

## సోదరభావానికి, రక్షణకు రాఖీ ప్రతీక

- మహిళల హక్కుల పరిరక్షణకు కట్టుబడాలి
- సమాజ వికాసంలో మహిళల పాత్ర కీలకం
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా



**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
సోదరభావం, పరస్పర రక్షణకు రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ కాలనీలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య సభ్యులు సాబీర్ పాషాకు రాఖీ కట్టి, స్వీట్లు తినిపించారు. సాబీర్ పాషా మాట్లాడుతూ సమాజ, కుటుంబ వికాసంలో మహిళల పాత్ర కీలకమన్నారు. మహిళలకు సమాన అవకాశాలు, రక్షణ కల్పించినప్పుడే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. మహిళల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణకు సీపీఐ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళాసమాఖ్య సభ్యులు సౌజన్య, రత్నకుమారి, ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, కైసర్, షాహీమ్, షమీమ్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కాంగ్రెస్ నాయకురాలు కుంజా కవిత

**భద్రాచలం (తెలంగాణ వాణి)**
రక్షాబంధన్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కి భద్రాచలంకు చెందిన కుంజ కవిత రాఖి కట్టి సోదర భావాన్ని కనపరిచారు. శుక్రవారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లోగల ముఖ్యమంత్రి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, బూర్గంపాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కుంజా భిక్షం కుమార్తె కుంజా కవిత ముఖ్యమంత్రికి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి తో ఆత్మీయంగా పలకరించుకున్నారు.



# 50 ఎకరాల్లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు

- క్రీడాకారులకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కృషి
- జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**
నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత కల్పించి, క్రీడాకారులకు అవసరమైన మెరుగైన మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని



వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, సీనియర్ క్రీడాకారులు, కోచ్‌లతో సమగ్ర స్పోర్ట్స్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బృందావనం ప్రాంతం సమీపంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో అన్ని హంగులతో కూడిన సమగ్ర క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ వంటి క్రీడలకు అవసరమైన మైదానాలు, కోచ్‌ల సహకారం, మెరుగైన శిక్షణా సౌకర్యాలను అందుబాటులోకి తెస్తామన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కొత్తగూడెం పేరును నిలబెడతారని పేర్కొన్నారు. మైదానాల కొరత తీర్చి, క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామారెడ్డి, వాసిరెడ్డి మురళీ, మహీధర్, పుట్టా శంకరయ్య, డాక్టర్ యుగేందర్ రెడ్డి, వాసిరెడ్డి నరేష్, ప్రేమ్, బావుసింగ్, వై.వి. వెంకటేశ్వరరావు, బాబ్జి, ఖాసీం, మాటపర్తి రమేష్, హనుమంతరావు, చలపతి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి కొరత ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు చేయాలి

- ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్
- జీఎం వెంకటరమణకు వినతిపత్రం

**కొత్తగూడెం, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం సింగరేణి ఏరియాలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు చేయాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ఏరియా జీఎం సీహెచ్. వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. రుద్రంపూర్, గౌతమ్‌పూర్, రామవరం ప్రాంతాల్లోని కమ్యూనిటీ హాళ్లు, క్లబ్బులు, ప్రొ. జయశంకర్ గ్రౌండ్‌లో నీటి కొరత కారణంగా కార్మికులు, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు చేయడంతో పాటు రామవరం కమ్యూనిటీ హాల్ వద్ద ఇప్పటికే ఉన్న బోరుకు మోటార్ బిగించాలని కోరారు. ప్రొ. జయశంకర్ గ్రౌండ్‌లో వాకింగ్



ట్రాక్ సమస్య, డ్రైనేజీ నీటి కోసం పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి జీఎం సానుకూలంగా స్పందించినట్లు రజాక్ తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- బహుజన విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్న ప్రభుత్వాలు
- జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**చుంచుపల్లి, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. చుంచుపల్లిలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో వారి చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వం



వెంటనే బకాయిలు విడుదల చేయకపోతే విద్యార్థుల పక్షాన జేబీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేబీపీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరునాయక్, వినయ్, సోనూ, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రవక్త బోధనలు జగతికి మార్గదర్శకాలు

- సౌభ్రాతృత్వ భావనతోనే శాంతి సౌభాగ్యాలు
- మనుషులంతా ఒక్కటనేది ప్రవక్త సందేశం
- అసమానతలు వీడి ఐక్యంగా ముందడుగు వేయాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**
మహమ్మద్ ప్రవక్త బోధనలు జగతికి మార్గదర్శకాలని, సమసమాజ స్థాపనకు ఆయన చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినం 'మిలాద్ ఉన్ నబీ' పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని మసీద్ కమిటీలు, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో పాతడిపో సెంటర్ నుంచి రైల్వే స్టేషన్ వరకు భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయీమ్ ఖురేషి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కూనంనేని పాల్గొని ప్రసంగించారు. మానవత్వ విలువల పరిరక్షణే పరమ ధర్మమని, సమస్త మానవాళి క్షేమం కోసమే ప్రవక్త జీవన గమనం సాగిందని ఆయన గుర్తుచేశారు. కుల, మత, ప్రాంతీయ విద్వేషాలను పారద్రోలి పరస్పర విశ్వాసంతో జీవించినప్పుడే నిజమైన అభివృద్ధి




సాధ్యమన్నారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు, మతసామరస్య పరిపుష్టికి ప్రవక్త సందేశాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన మార్గాన్ని అనుసరిస్తూ సోదరభావాన్ని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ పాల్గొనిమాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యూ ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, మైనార్టీ నాయకులు షమ్మీద్దీన్, జాఫర్ ఖురేషి, సిరాజ్ భాయ్, హాజీ రంజాన్ ఖాన్, అన్వర్ పాషా, దస్తగిరి టీచర్, ఖాజా బాబా, తాజుద్దీన్, యకూబ్ ఖాద్రి, బాబుజని ఖాన్, అబ్దుల్లా, ఎండీ జమాల్, ఖమర్, జుబేద్ ఆలం, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం మైనింగ్‌లో హట్టి--సింగరేణి జతకట్టాలి : డిప్యూటీ సీఎం భట్టి



బంగారం మైనింగ్‌లో విశేష అనుభవం ఉన్న కర్ణాటక ప్రభుత్వ రంగ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలను పరిశీలించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక--ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి అధికారులను ఆదేశించారు. హట్టి సాంకేతిక అనుభవాన్ని, సింగరేణి ఖనిజ అన్వేషణ--తవ్వకాల నైపుణ్యాన్ని సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తికి మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు.రాయచూర్ జిల్లాలోని హట్టి, యూటీ బంగారు గనులను సందర్శించిన భట్టి విక్రమార్క.. ఖనిజం తవ్వకం నుంచి శుద్ధ బంగారం తయారీ వరకు జరుగుతున్న ప్రక్రియలను పరిశీలించారు. బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధి, ఆధునిక సాంకేతికత, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ తదితర రంగాల్లో రెండు సంస్థలు కలిసి పనిచేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దేశ ఆర్థిక భద్రతలో బంగారానికి కీలక ప్రాధాన్యత ఉందని, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. హట్టి--సింగరేణి భాగస్వామ్యం ద్వారా బంగారం ఉత్పత్తి పెంపుతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం, ఉపాధి అవకాశాలు పెరగడం, దేశ ఆర్థికాభివృద్ధికి ప్రయోజనం చేకూరడం వంటి సానుకూల ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు.

## సింగరేణి సివిల్ వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ పరికరాలు పంపిణీ

**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)**
సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో సివిల్ డిపార్ట్మెంట్ వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులకు శుక్రవారం రక్షణ పరికరాలు హెల్మెట్లు, బూట్లను అధికారులు, యూనియన్ నాయకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ ఏఈ కే సాయికిరణ్, ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య లు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులు రిస్క్ తో కూడుకున్న పనులు చేస్తున్నప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ పరికరాలను ఉపయోగించాలని సూచించారు.కార్పొరేట్ సివిల్ ఎస్ ఇ పి. రాజేంద్ర ప్రసాద్ సహకారంతో వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులకు హెల్మెట్లు మరియు బూట్లను అందజేసిన కాంట్రాక్టర్ హాజి బాబా కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ సూపర్వైజర్ ఎస్ కె నిజాముద్దీన్,ఏఐటీయూసీ నాయకులు జీడి రమేష్, రబ్బానీ పాషా, ఐఎన్టియుసిఐ నాయకులు సోమశేఖర్, సూపర్వైజర్ జె. గురుమూర్తి మరియు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## ఏఐవైఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా రవి కిరణ్ ఏకగ్రీవ ఎన్నిక

**కొత్తగూడెం, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)లో 2008 నుంచి కార్యకర్తగా కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న 24వ డివిజన్‌కు చెందిన రవి కిరణ్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఐవైఫ్ సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గత కొన్నేళ్లుగా 24వ డివిజన్‌లో సీపీఐ పార్టీని బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ రవి కిరణ్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ యువతను సమీకరించడంలో కీలకంగా పనిచేశారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు ఆశీస్సులతో, సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే సాబీర్ పాషా నాయకత్వంలో పార్టీ కార్యకలాపాల్లో కొనసాగుతున్న రవి కిరణ్‌కు ఈ బాధ్యత అప్పగించారు. ఏఐవైఫ్ జిల్లా నిర్మాణ మహాసభలో తనను జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై రవి కిరణ్ హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషాతో పాటు పార్టీకి అండగా నిలిచిన క్రిస్టోఫర్, గట్టయ్య, ధనలక్ష్మి, 24వ డివిజన్ సీపీఐ నాయకులు, స్నేహితులు, ప్రజలు, యువజన నాయకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ యువత సమస్యల పరిష్కారానికి, ప్రజా ఉద్యమాల బలోపేతానికి కృషి చేస్తానని రవి కిరణ్ పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి



**హైదరాబాద్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి)**
మహిళా సాధికారతకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి అన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిను కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని కల్పనా చౌదరి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని కలసి రాఖీ కట్టిన అనంతరం ఆమె మాట్లాడుతు మహిళలు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని, మహిళల ఆర్థిక స్వావలంబన, భద్రత, ఉపాధి అవకాశాల కల్పనకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి మరింత బలాన్నిస్తున్నాయని అన్నారు.



## ఎమ్మెల్యే కోరం కనకయ్యకు రాఖీలు కట్టిన తోబుట్టువులు

**టేకులపల్లి, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
రక్షాబంధన్ సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆయన సోదరుడు సురేందర్ లకు వారి తోబుట్టువులు అనసూర్య, సరస్వతిలు కోయగూడెంలోని స్వగృహంలో రాఖీలు కట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ రక్షాబంధన్ అక్కాచెల్లెళ్ల అనురాగానికి, సోదరభావానికి ప్రతీక అన్నారు. నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## రాఖీ పండుగ రోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### అర్హులందరికీ కార్డులు అందేలా చర్యలు




**అచ్చంపేట, ఆగస్టు 28 (తెలంగాణ వాణి న్యూస్ ప్రతినిధి)**
రాఖీ పండుగను పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మన్ననూరు గ్రామపంచాయతీ పరిధిలోని మూడు రేషన్ దుకాణాలకు చెందిన లబ్ధిదారులకు గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్డుల పంపిణీ చేపట్టారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కొనసాగుతుందని సర్పంచ్ మంజుల తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, లబ్ధిదారులు సకాలంలో గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి కార్డులు పొందాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల రాజారాం, శంబు వెంకటరమణ, పంబలి బుచ్చయ్య, శంబు నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రహీం, జీపీఓ, రేషన్ డీలర్లు సంధ్యారాణి, బతుకమ్మ, సహజన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ



**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో,(ఆగస్టు 28 ) :**
రాఖీ పండుగ సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్‌కు ఆయన సోదరీమణులు ఆత్మీయంగా రాఖీలు కట్టారు. అనంతరం సాంప్రదాయ పద్ధతిలో మంగళహారతులు ఇచ్చి ఆశీర్వదించారు.కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహాలతో రాఖీ పండుగను జరుపుకున్నారు. సోదరీమణుల ప్రేమాభిమానాలకు వినయ్ భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు.అన్నాచెల్లెళ్ల అనుబంధం, ఆత్మీయతకు రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని, ప్రతి కుటుంబంలో సంతోషాలు వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**కోరుట్ల రూరల్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
అన్నాచెల్లెళ్ల ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి రాఖీ పౌర్ణమి ప్రతీకగా నిలుస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా ఆయన సోదరి డాక్టర్ సమత సంజయ్‌కు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తుందని, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమాను రాగాలు, ఆప్యాయతలు ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షిం చారు. ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకున్నారు.

# తెల్లకాగితంపై బిల్లులు.. ప్రభుత్వ ఆదాయానికి గండి

- అడ్డుకట్ట వేయాల్సిన నిఘా వ్యవస్థ నిద్రావస్థలో..
- లక్షల లావాదేవీలకు సైతం పక్కా బిల్లులు ఇవ్వని వ్యాపారులు

**వనపర్తి, ఆగస్టు 28 (గంధం రవికుమార్, తెలంగాణ వాణి ప్రతినిధి):**
వనపర్తి జిల్లాలో కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా తెల్లకాగితాలపై బిల్లులు రాస్తూ వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షల రూపాయల విలువైన వస్తువులను విక్రయిస్తున్నప్పటికీ వినియోగదారులకు పక్కా బిల్లులు ఇవ్వకుండా తెల్లకాగితంపై వివరాలు రాసి చేతులు దులుపు కుంటున్నారని సమాచారం. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన పన్ను ఆదాయానికి గండిపడే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అడిగితేనే బిల్లు..**
జీఎస్టీ విధానం అమల్లో ఉన్నప్పటికీ జిల్లా కేంద్రంతో పాటు మున్సిపల్ పట్టణాల్లోని కొన్ని షాపింగ్ మాల్స్, వస్త్ర, బంగారం, స్టీల్, సిమెంట్ దుకాణాల్లో వినియోగదారులు అడిగితేనే బిల్లులు ఇస్తున్నారని తెలుస్తోంది. అడగని వారికి తెల్లకాగితంపై 'ఎస్టిమేట్' అంటూ రాసి ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి కాగితాలపై దుకాణం పేరు, జీఎస్టీ వివరాలు, పన్ను వివరాలు తదితర పూర్తి సమాచారం లేకపోవడంతో కొనుగోలుదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

**పన్ను పెరుగుతుందంటూ..**
పక్కా బిల్లు ఇస్తే జీఎస్టీతో వస్తువుల ధర పెరుగుతుందని కొందరు వ్యాపారులు వినియోగదారులకు చెబుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో చాలామంది వినియోగదారులు బిల్లు అడగకుండానే కొనుగోళ్లు చేస్తున్నారని సమాచారం. ఫలితంగా బిల్లుల జారీపై పర్యవేక్షణ కొరవడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**బంగారం, వస్త్ర వ్యాపారంలో అధిక లావాదేవీలు**
వనపర్తి జిల్లా కేంద్రంలో బంగారం, వస్త్ర వ్యాపారం పెద్దఎత్తున సాగుతోంది. వందలాది దుకాణాలు ఉండటంతో నిత్యం భారీగా లావాదేవీలు జరుగుతున్నాయి. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు ఇక్కడికి వచ్చి సరుకులు కొనుగోలు చేస్తుంటారు. బియ్యం, నూనె, చిరుధాన్యాల హోల్‌సేల్ వ్యాపారం కూడా కొనసాగుతోంది. కొన్ని సందర్భాల్లో సరుకులను గోదాముల నుంచి నేరుగా సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది.

**వినియోగదారులు అప్రమత్తం కావాలి**
వస్తువులు కొనుగోలు చేసిన ప్రతిసారీ వ్యాపారి నుంచి పక్కా బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని వినియోగదారులకు సూచిస్తున్నారు. బిల్లు ఇవ్వడానికి వ్యాపారి నిరాకరిస్తే సంబంధిత అధికారులకు లేదా వినియోగదారుల ఫోరమ్‌కు ఫిర్యాదు చేయవచ్చు. పక్కా బిల్లులు ఇవ్వకుండా నిబంధనలను ఉల్లంఘించే వ్యాపారులపై సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# డెంగ్యూ, మలేరియా నివారణపై ప్రత్యేక దృష్టి

**ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి: అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**వనపర్తి, ఆగస్టు 29 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
డెంగ్యూ, మలేరియా నివారణకు అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ సూచించారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 19, 20, 8వ వార్డుల్లో నిర్వహించిన డ్రై డే కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు, యాంటీ లార్వా ఆపరేషన్లను పరిశీలించారు. వార్డుల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దోమల నివారణ చర్యలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. ప్రజలు ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ




లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించి అధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్, ఆరోగ్య, మున్సిపల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, వార్డు ప్రతినిధులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఇళ్ల స్థలాల కబ్జా

### ఏళ్లు గడిచినా చర్యలు శూన్యం.. వీహెచ్ ఆగ్రహం

**ఘట్‌కేసర్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
పేద దివ్యాంగుల ఇళ్ల నిర్మాణానికి కేటాయించిన కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురై ఏళ్లు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు (వీహెచ్) ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనే జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినా కబ్జాదారులపై చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ మహేంద్రహిల్స్/పీహెచ్‌సీ కాలనీ సర్వే నంబర్ 14లో పేద, శారీరక దివ్యాంగుల ఇళ్ల నిర్మాణం కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో 5 ఎకరాల 21 గుంటల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు వీహెచ్ తెలిపారు. అందులో 3 ఎకరాల 21 గుంటల్లో ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, మరో రెండు ఎకరాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. అయితే సుమారు రూ.20 కోట్లకు పైగా విలువైన రెండు ఎకరాల భూమిని కొందరు కబ్జాదారులు ఆక్రమించుకుని, సర్వే నంబర్ 14ను 15, 16గా మార్చి ఇతరులకు అక్రమంగా విక్రయించినట్లు ఆరోపించారు.

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా..**
ఈ వ్యవహారంపై 2021లోనే జీహెచ్ఎంసీ హౌసింగ్ విభాగం లేఖలతో సహా పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వీహెచ్ తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆయన మండిపడ్డారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు స్థల పరిశీలనకు వచ్చిన సందర్భాల్లో కబ్జాదారులు అడ్డుకుంటున్నా ప్రభుత్వం, అధికారులు మౌనం వహించడం సరికాదన్నారు.

**క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**
పేద దివ్యాంగులకు దక్కాల్సిన భూమిని ఆక్రమించిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వీహెచ్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమగ్ర సర్వే నిర్వహించి, కబ్జాకు గురైన రెండు ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరారు. అర్హులైన దివ్యాంగులకు అక్కడ ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు

# మైదానంలో గంట.. ఆరోగ్యం మీ వెంట

**'ఏక్ గంట్ ఖేల్ కే మైదాన్ మే' అంటూ సందేశం**

**పెద్దపల్లి, ఆగస్టు 28 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా సుల్తానాబాద్ ఖేల్ ఇండియా సెంటర్‌లో శుక్రవారం వివిధ క్రీడా, వ్యాయామ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం క్రీడాకారులు, విద్యార్థులకు క్రీడలు, వ్యాయామంపై అవగాహన కల్పించారు. 'ఏక్ గంట్ ఖేల్ కే మైదాన్ మే' నినాదంతో ప్రతిరోజూ కనీసం గంటసేపు క్రీడలు, వ్యాయామానికి కేటాయించాలని సూచించారు. జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి ఏ. సురేష్, సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత మాట్లాడుతూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని తెలిపారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు



రోజూ కొంత సమయం మైదానంలో గడపాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులకు సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ నెల 30వ తేదీ వరకు జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమీరిశెట్టి తిరుపతి, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ అంతటి శంకరయ్య, కోచ్ గెల్లు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మీ రక్షణే.. మీ కుటుంబానికి శ్రీరామరక్ష'

**పెద్దపల్లి: ఆగస్ట్, 28 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ ఏసీపీ రామగుండం సీహెచ్. శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్థానిక మున్సిపల్ చౌరస్తా వద్ద ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలపై వచ్చిన వాహనదారులకు రాఖీలు కట్టి, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. మీ రక్షణే... మీ కుటుంబానికి శ్రీరామరక్ష అనే నినాదంతో హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వాహనదారులకు సూచించారు.రహదారిపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని పోలీసులు సూచించారు.



రక్షాబంధన్ సందర్భంగా నిర్వహించిన ఈ వినూత్న అవగాహన కార్యక్రమానికి వాహనదారుల నుంచి మంచి స్పందన లభించింది.కార్యక్రమంలో రామగుండం ట్రాఫిక్ సీఐ బి.రాజేశ్వరరావు,ఎస్సై జి. హరి శేఖర్‌తో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూ మరణాలకు జిల్లా అధికారులదే బాధ్యత

- 20 రోజుల క్రితమే వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదు
- టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా

**వనపర్తి, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



వనపర్తి జిల్లాలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు విజృంభిస్తున్నా జిల్లా యంత్రాంగం పట్టించుకోవడం లేదని తెలంగాణ జనసమితి (టీజేఎస్) జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాదర్ పాషా ఆరోపించారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీజనల్ వ్యాధుల తీవ్రతపై 20 రోజుల క్రితమే కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చి ముందస్తు చర్యలు చేపట్టాలని కోరినా స్పందించలేదని అన్నారు. అధికారుల నిర్లక్ష్యంతోనే వరుసగా మరణాలు సంభవిస్తున్నాయని ఆరోపించారు. కలెక్టర్, డీఎంహెచ్ఓ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో డెంగ్యూ కేసులు, మరణాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని, ప్రతి వార్డులో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్లేట్‌లెట్లు, బెడ్లు, మందులు అందుబాటులో ఉంచాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యాధుల కారణంగా మృతిచెందిన కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని కోరారు. జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించకపోతే బాధిత కుటుంబాలు, ప్రజా సంఘాలతో కలిసి కలెక్టరేట్ ముట్టడి చేపడతామని ఖాదర్ పాషా హెచ్చరించారు.

## తరుగు, సర్వర్ సమస్యలతో సతమతమవుతున్న రేషన్ డీలర్లు

- అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు
- సమస్యల పరిష్కారానికి డీలర్లు సమిష్టిగా పోరాడాలి: బచ్చురాము

**వనపర్తి, ఆగస్టు 28 (గంధం రవికుమార్, తెలంగాణ వాణి ప్రతినిధి):**



రేషన్ దుకాణాలకు సరఫరా అయ్యే బియ్యంలో తరుగు, సర్వర్, బయోమెట్రిక్ సమస్యలతో డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వనపర్తి జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బచ్చురాము తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గోదాముల నుంచి రేషన్ షాపులకు బియ్యం చేరేలోపే తరుగు వస్తోందని, ఈ నష్టాన్ని డీలర్లే భరించాల్సి వస్తోందన్నారు. గోదాం నుంచి బియ్యం పంపించే సమయంలో సరైన తూకం వేయడం లేదని, నెలకు 5--6 క్వింటాళ్ల వరకు తరుగు వస్తున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. దీంతో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ సమయంలో డీలర్లు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తరుగు సర్దుబాటు చేసే క్రమంలో కార్డుదారులతో వివాదాలు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సర్వర్ సతమతం, బయోమెట్రిక్ సమస్యలు, సకాలంలో స్టాక్ రాకపోవడం, ఒకేసారి మూడు నెలల బియ్యం నిల్వ చేయాల్సి రావడం వంటి సమస్యలు డీలర్లకు భారంగా మారాయని అన్నారు. నిల్వ సౌకర్యాలు సరిగా లేక బియ్యం పురుగుల బారినపడి పాడవుతున్న సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదని బచ్చురాము అన్నారు. డీలర్ల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని రేషన్ డీలర్లంతా ఐక్యంగా ఉండి సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు.

## అక్రమ విద్యుత్ కనెక్షన్ తొలగించాలి

**ఘట్‌కేసర్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
అన్నోజిగూడ పరిధిలోని సర్వే నంబర్ 93లో నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేసిన విద్యుత్ కనెక్షన్‌ను వెంటనే తొలగించాలని బాలగౌని బాలరాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గత శనివారం నారపల్లి విద్యుత్‌శాఖ ఏఈకి లిఖితపూర్వక ఫిర్యాదు చేయడంతో పాటు భూమికి సంబంధించిన పత్రాలను సమర్పించినట్లు తెలిపారు. భూమికి సంబంధించిన అసలు పట్టాదారు ఉస్కె నర్సింహారెడ్డి నుంచి తాను చట్టబద్ధంగా జీపీఏ, సేల్‌డీడ్ హక్కులు పొందినట్లు బాలరాజ్‌గౌడ్ పేర్కొన్నారు. తన వద్ద పూర్తి హక్కులు, సంబంధిత ధ్రువపత్రాలు ఉన్నప్పటికీ బోయినపల్లి మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు విద్యుత్ కనెక్షన్ ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు.

**క్షేత్రస్థాయిలో విచారణ**
తప్పుడు సమాచారంతో విద్యుత్ కనెక్షన్ పొందినట్లు ఆరోపిస్తూ అధికారులు క్షేత్రస్థాయిలో పునఃపరిశీలన చేయాలని కోరారు. విద్యుత్‌శాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి కనెక్షన్‌ను తొలగించడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తనకు న్యాయం జరిగే వరకు చటపరంగా పోరాటం కొనసాగిస్తానని బాలరాజ్‌గౌడ్ స్పష్టం చేశారు.

## ధర్మారం ఎస్సైగా శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ

**ధర్మారం, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**




ధర్మారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఎంబడి శ్రీకాంత్ శుక్రవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై ఎం. ప్రవీణ్‌కుమార్ కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయానికి వీఆర్‌కు బదిలీ కావడంతో, ఆయన స్థానంలో శ్రీకాంత్‌ను ధర్మారం పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.
బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌కు పోలీస్ స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థినికి బంగారు పతకం

**ధర్మారం, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న వనం అఖిల రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సత్తా చాటింది. ఈ నెల 26, 27 తేదీల్లో హన్మకొండలో నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్రస్థాయి సౌత్‌జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అండర్--20 హైజంప్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్‌కుమార్ అఖిలను అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు బైకాని కొమురయ్య, మేకల సంజీవరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెను అభినందించారు.



## రాఖీ బంధంతో.. శిశుగృహంలో సందడి

### చిన్నారులతో రాఖీలు కట్టించుకున్న జిల్లా సంక్షేమ అధికారి



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రక్షాబంధన్ సందర్భంగా కరీంనగర్ శిశుగృహంలో శుక్రవారం రాఖీ పండుగ వేడుకలను నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారి మార్త సరస్వతి చిన్నారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులతో రాఖీలు కట్టించుకుని, వారికి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మ ప్రేమకు దూరంగా శిశుగృహంలో సంరక్షణ పొందుతున్న చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి వారిలో ఆనందాన్ని నింపారు. ఆమె రాకతో చిన్నారులు ఉత్సాహంగా రాఖీలు కట్టి సందడి చేయడంతో శిశుగృహంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో మిషన్ వాత్సల్య ప్రొటెక్షన్ ఆఫీసర్ పూదరి శాంత, చైల్డ్ హెల్ప్‌లైన్ సిబ్బంది సుందరగిరి సాయికిరణ్ గౌడ్, ఏఎన్ఎం మెట్టు రమాదేవి, కౌన్సిలర్ కీర్తి, ఆయాలు, సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.

## బస్సు ఆపి తమ్ముడికి రాఖీ

### విధుల్లో ఉన్న తమ్ముడి కోసం అక్క ఆత్మీయత.. రేణిగుంటలో హృద్యమైన దృశ్యం



**తిమ్మాపూర్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రాఖీ పండుగ సందర్భంగా విధుల్లో ఉన్న తమ్ముడికి రాఖీ కట్టేందుకు అక్క బస్సును ఆపించి మరీ రాఖీ కట్టిన హృద్యమైన ఘటన తిమ్మాపూర్ మండలం రేణిగుంటలో శుక్రవారం చోటుచేసుకుంది. గోదావరిఖని ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న మెండ రాజుకు పండుగ రోజు సెలవు లేకపోవడంతో విధుల్లో ఉన్నారు. తమ్ముడికి రాఖీ కట్టాలన్న ఆప్యాయతతో ఆయన సోదరి తమ్మనవేని స్వప్న గోదావరిఖని నుంచి హైదరాబాద్ వెళ్తున్న బస్సును రేణిగుంట వద్ద ఆపించారు. బస్సులో ఉన్న తమ్ముడు రాజుకు రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించారు. అక్కాతమ్ముళ్ల ఆత్మీయతను చూసిన ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేసి వారిని అభినందించారు. విధి నిర్వహణలో ఉన్న తమ్ముడి వద్దకు అక్క స్వయంగా చేరుకుని రాఖీ కట్టడం రాఖీ పండుగ గొప్పతనాన్ని చాటిందని పలువురు పేర్కొన్నారు.

## ఘనంగా యజుర్వేద ఉపాకర్మ వేడుకలు



**శేరిలింగంపల్లి, ఆగస్టు 28 (తెలంగాణ వాణి విలేకరి):**
శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని లక్ష్మీగణపతి బ్రాహ్మణ సంఘం చందానగర్ శాఖ ఆధ్వర్యంలో యజుర్వేద ఉపాకర్మ వేడుకలను శుక్రవారం సీతారామాంజనేయ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఘనాపాటి హరి సీతారామమూర్తి నేతృత్వంలో వేదోక్తంగా ఉపాకర్మ కార్యక్రమాన్ని నిర్వహించి, నూతన యజ్ఞోపవీత ధారణ చేయించారు. వేదాలను అందించిన ఋషులు, పితృదేవతలకు తర్పణాలు సమర్పించి, అనంతరం హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను వేద మంత్రాల మధ్య నిర్వహించారు. కార్యక్రమం అనంతరం ఘనాపాటి హరి సీతారామమూర్తిని తాంబూలంతో సత్కరించారు. సంఘం ప్రతినిధి శశిధర్తో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐబెక్స్ ల్యాబ్స్ నూతన కార్యాలయం ప్రారంభం

### ఆధునిక సాంకేతిక రంగాల్లో పెట్టుబడులతో

### యువతకు ఉపాధి అవకాశాలు

**హైదరాబాద్/శేరిలింగంపల్లి, ఆగస్టు 28 (తెలంగాణ వాణి విలేకరి):**
హైదరాబాద్ గచ్చిబౌలిలోని మహావీర్ గేట్‌వేలో ఏర్పాటు చేసిన ఐబెక్స్ ల్యాబ్స్--క్లౌడ్ ఏఐ డేటా సంస్థ నూతన కార్యాలయాన్ని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా టెక్నాలజీ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఇలాంటి ఆధునిక సాంకేతిక సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు రాష్ట్ర ఐటీ రంగం మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఐబెక్స్ ల్యాబ్స్ భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అమిత్‌రెడ్డి, ఐబెక్స్ సంస్థ చైర్మన్ శ్రీధర్ అడుసుమిల్లి, సీఈఓ శ్రీరామ్, తిప్పర్తి మాజీ జడ్పీటీసీ పాశం రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రీ--సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశం**
**జగిత్యాల, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



జిల్లాలో చేపట్టిన గ్రామాల రీ--సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తహసీల్దార్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులకు రీ--సర్వేపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ కమతాలను ఖచ్చితంగా కొలిచి భూ రికార్డులను నవీకరించడంతో పాటు భూ యజమానుల హక్కులను పరిరక్షించడం, భవిష్యత్ వివాదాలను నివారించడం రీ--సర్వే లక్ష్యమన్నారు.గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించి భూ యజమానులు, రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ, అటవీ, చెరువులు, కుంటలు, రహదారులు, శ్మశాన వాటికలు తదితర భూములను స్పష్టంగా గుర్తించి రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. సర్వే అనంతరం భూ యజమానులకు నోటీసులు జారీ చేసి, వారి సమక్షంలో హద్దులను నిర్ధారించాలని ఆదేశించారు. వచ్చిన అభ్యంతరాలను నిష్పక్షపాతంగా నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు .కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, రెవెన్యూ, సర్వే--ల్యాండ్ రికార్డులు, అటవీ, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల అధికారులు, తహసీల్దార్లు, సర్వేయర్లు, గిర్దావర్లు, గ్రామ పాలనాధికారులు పాల్గొన్నారు.

## వ్యాపార ఆవిష్కరణ, సుస్థిర సమాజంపై గీతంలో అంతర్జాతీయ సదస్సు

**పటాన్ చెరు, ఆగస్టు 28, (తెలంగాణ వాణి):**
హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ బిజినెస్ కు చెందిన సెంటర్ ఫర్ బిజినెస్ గ్రోత్ (సీబీజీ), రెండవ అంతర్జాతీయ వ్యాపార ఆవిష్కరణ, సుస్థిర సమాజం సదస్సు (బీఐఎస్ఎస్–2026)ను డిసెంబర్ 10–11, 2026 తేదీలలో నిర్వహించనుంది. 'మానవ–యంత్ర అనుసంధానం ద్వారా వ్యాపార శ్రేష్ఠత: మానవ అంతర్దృష్టి, యంత్ర మేధస్సు' అనే ఇతివృత్తంతో జరగనున్న ఈ సదస్సు, వ్యాపారంలో మానవ మేధస్సు, కృత్రిమ మేధస్సు మధ్య అభివృద్ధి చెందుతున్న సంబంధాన్ని అన్వేషించడానికి ప్రముఖ విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, వర్ధమాన పండితులను ఒకచోట చేర్చనుంది. అమూర్త పత్రాలను సెప్టెంబర్ 15 లోగా, పూర్తి పత్ర సమర్పణ అక్టోబర్ 10వ తేదీ లోగా చేయాలని, సదస్సులో పాల్గొనాలనుకునే వారు తమ పేర్లను సెప్టెంబరు 30లోగా నమోదు చేసుకోవాలన్నారు. ఇతర సమాచారం కోసం డాక్టర్ అజయ్ కుమార్ 88266 99667 లేదా డాక్టర్ ఆర్. వీరబాబు 99665 78892లను సంప్రదించాలని, లేదా **biss2026@gitam.in**కు ఈమెయిల్ చేయాలని సూచించారు

## కలెక్టర్ రాజర్షిషాకు రాఖీలు కట్టిన మహిళా అధికారులు

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ కుటుంబ సభ్యులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళా అధికారులు, విద్యార్థినులు, రిమ్స్ వైద్య సిబ్బంది ఆయనకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల భద్రత, సంక్షేమానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా అవసరమైన సహకారం, రక్షణ కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అనంతరం రాఖీ కట్టిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ రవీందర్, జడ్పీ సీఈఓ రవి, ఏడీ ప్రభాకర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, మహిళా అధికారులు మాధవి, మిల్కా, సునీత కుమారి, సోనియా, డా. సాధన, డా. సుమలత, శ్రీలత, అధికారులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దివ్యాంగులకు మెరుగైన సేవలు

**రిమ్స్‌లో సౌండ్ ప్రూఫ్ గది ప్రారంభించిన కలెక్టర్ రాజర్షిషా**
**ఆదిలాబాద్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
దివ్యాంగులకు ఒకేచోట సమగ్ర సేవలు అందించేందుకు రిమ్స్‌లో రూ.6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సౌండ్ ప్రూఫ్ గదిని జిల్లా కలెక్టర్ రాజర్షిషా శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గదిలో వైద్య పరీక్షలతో పాటు యూడీఐడీ అసెస్‌మెంట్, సదరం సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల అనంతరం సర్టిఫికెట్లను పోస్టు ద్వారా నేరుగా పంపేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దివ్యాంగుల పింఛన్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 3 వేలకు పైగా దివ్యాంగుల పింఛన్లు ఆన్‌లైన్ చేసినట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఆర్డీవో రవీందర్, ఏపీవో పెన్షన్ శేషారావు, రిమ్స్ వైద్యులు, దివ్యాంగులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



## నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం అందించాలి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాజర్షిషా**
**ఆదిలాబాద్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
చనాక--కోరాట ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాసితులు, బాధితులకు వెంటనే నష్టపరిహారం అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో తహశీల్దార్లు, సంబంధిత అధికారులతో ప్రాజెక్టు భూసేకరణ, నిర్వాసితుల సమస్యలపై సమీక్ష నిర్వహించారు. పాజెక్టు పరిధిలో మిగిలిన సుమారు రూ.55 కోట్ల నిధులను వినియోగిస్తూ, సెప్టెంబర్ 30లోగా 487 ఎకరాల భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సేకరించిన భూములకు సంబంధించిన నష్టపరిహారాన్ని అర్హులైన రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని సూచించారు. నిర్వాసితులకు సకాలంలో న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ జగదీశ్వర్ రావు, ఏవో ఎస్తేర్ వర్ణ, భోరాజ్, భీంపూర్, జైనథ్, తాంసి తహశీల్దార్లు బాబు సింగ్, రమేష్, నారాయణ, గణేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



## నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ నేతలు

**మంచిర్యాల, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
జైపూర్ మండలం నర్వ గ్రామానికి చెందిన నేతకాని సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పొట్టాల నాగరాజు తల్లి పోసవ్వ ఇటీవల మృతి చెందడంతో పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శుక్రవారం నర్వకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోసవ్వ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ నాగరాజును ఓదార్చారు. కార్యక్రమంలో నేతకాని సంఘం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ దుర్గం నరసయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కలాలి నరసయ్య, కామెర ప్రకాష్, జాడి రామచందర్, రాష్ట్ర యువజన కార్యదర్శి డి.ఎస్. నేత, రాష్ట్ర నాయకులు జాడి రాజేష్, నర్వ మాజీ సర్పంచ్ దూట రాజ్‌కుమార్, మల్కారి మల్లేష్, రాజేశం తదితరులు పాల్గొన్నారు





## చెంజర్లలో ట్రాక్టర్‌పై మగ్గం నేత

### రాఖీ పౌర్ణమి వేళ పద్మశాలీల సంప్రదాయ కార్యక్రమం

**మానకొండూర్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలీల సంప్రదాయ ఆచారంలో భాగంగా చెంజర్ల గ్రామంలో శుక్రవారం ట్రాక్టర్‌పై మగ్గం ఏర్పాటు చేసి నేత కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పద్మశాలీల కులవృత్తి, చేనేత సంప్రదాయానికి ప్రతీకగా మగ్గాన్ని ట్రాక్టర్‌పై ఏర్పాటు చేసి గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా శివాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ట్రాక్టర్‌పై మగ్గంతో నేసిన వస్త్రాలను గ్రామంలోని హనుమాన్ ఆలయం, శివాలయం, గుట్టపై ఉన్న శివాలయంలో దేవతామూర్తులకు సమర్పించారు. సంప్రదాయ వస్త్రాలు ధరించిన పద్మశాలీలు కార్యక్రమంలో పాల్గొని తమ కులవృత్తి, చేనేత సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ గొల్లెన కొమరమ్మ కొమురయ్య, ఉపసర్పంచ్ గడ్డి గణేష్, పద్మశాలి సంఘం నాయకులు ఎలగం రాజయ్య, భైరి వెంకటయ్య, ఎల్లయ్య, రమేష్, రాములు, ఒడ్నాల ఓదెలు, సదానందం, మార్కండేయ, బొలబత్తుల ఆంజనేయులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పౌర్ణమి

**హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్**
**హుజూరాబాద్, ఆగస్టు 28 (టుడేస్ న్యూస్):**
రాఖీ పౌర్ణమి సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల ప్రేమ, ఆప్యాయతలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి కుటుంబంలో ప్రేమ, ఆనందం, ఐక్యతలను పెంపొందించాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## భక్తి శ్రద్ధలతో యజ్ఞోపవీత ధారణ



**పెద్ద శంకరంపేట, ఆగస్టు 28, (తెలంగాణ వాణీ)**
: పెద్ద శంకరంపేట మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయంలో శుక్రవారం యజ్ఞోపవీత టజంధ్యా ధారణఊ కార్యక్రమం నిర్వహించారు. మార్కండేయ మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జంజాల పూర్ణిమ సందర్భంగా పద్మశాలీలు నూతన యజ్ఞోపవీత జంజంకు పసుపు కుంకుమలతో వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు చేసి ధరించారు. అందరూ సామూహికంగా మంత్రం పట్టిస్తూ మేడలో జంజాలు ధరించారు.ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు జంగం రాములు, సభ్యులు గుజ్జరి సంగమేశ్వర్, పడాల సదానందం, తదితరులు పాల్గొన్నారు

## చైర్‌పర్సన్ స్వగృహంలో రాఖీ వేడుకలు



**ఆదిలాబాద్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఆదిలాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ తన స్వగృహంలో మున్సిపల్ కౌన్సిలర్లకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వైస్ చైర్మన్ రోహిత్, ఎంఐఎం అధ్యక్షుడు నసీర్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఎనగంటి ప్రకాష్తో పాటు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ కౌన్సిలర్లను సోదరులుగా భావిస్తున్నానని, మున్సిపాలిటీ అభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. రాఖీ పండుగ సోదరభావం, ఆత్మీయతను మరింత బలపరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రోహిత్, ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు నసీర్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఇజ్జగిరి సంజయ్, టీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ఎనగంటి ప్రకాశ్, కౌన్సిలర్లు చరణ్ గౌడ్ , రిజ్వాన్, మహిబూబ్, పర్వేజ్, నాక్సేన్, రషీదుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

## సోదరీమణుల ఆప్యాయత.. విట్టల్ రెడ్డికి రాఖీలు

**నిర్మల్--భైంసా, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రక్షాబంధన్ సందర్భంగా ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి పలువురు సోదరీమణుల చేతుల మీదుగా రాఖీలు కట్టించుకున్నారు. సోదరీమణులు రాఖీలు కట్టి ఆయనకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విట్టల్ రెడ్డి సోదరీమణులతో ఆత్మీయంగా గడిపి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. సోదర––సోదరీమణుల ప్రేమానుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.



## చెన్నూర్‌లో అభివృద్ధి పనుల పరిశీలన

**పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు కలగకుండా నిరంతరాయంగా నీటి సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం చెన్నూర్‌లో అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన నీటి ట్యాంక్, పైప్‌లైన్ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం, శుద్ధమైన తాగునీరు అందించాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. విధులకు గైర్హాజరయ్యే ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. చెన్నూర్, కోటపల్లి తహసీల్దార్ కార్యాలయాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, ఎస్ఐఆర్, భూ రీ--సర్వే ప్రక్రియలను సమీక్షించారు. రీ--సర్వేను పారదర్శకంగా నిర్వహించి ప్రభుత్వ, అటవీ భూములు, గ్రామాల హద్దులను పక్కాగా నిర్ధారించాలని, భూభారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## ఆశ్రమ పాఠశాలలో అదనపు కలెక్టర్ తనిఖీ



**మంచిర్యాల,ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య సూచించారు. కాసిపేట మండలంలో పర్యటించిన ఆయన మల్కేపల్లి ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు.అనంతరం సోనాపూర్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కోలాం గిరిజన కుటుంబాలకు పండ్ల మొక్కలను పంపిణీ చేసి, వాటిని సంరక్షించాలని కోరారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**తోబుట్టువుల కలయికతో కుటుంబాల్లో ఆనందోత్సాహాలు..**

**కిటకిటలాడిన మార్కెట్లు**



**మంచిర్యాల, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. సోదరులు సోదరీమణులకు అండగా ఉంటామని భరోసా ఇస్తూ బహుమతులు అందజేశారు. మంచిర్యాల, మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్, చెన్నూర్, లక్షెట్టిపేట తదితర ప్రాంతాల్లో పండుగ సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల్లో నివసించే సోదరీమణులు స్వస్థలాలకు చేరుకుని సోదరులకు రాఖీలు కట్టారు. రక్షాబంధన్ సందర్భంగా రాఖీలు, మిఠాయిలు, పండ్లు, వస్త్రాలు, బహుమతి వస్తువుల కొనుగోళ్లు జోరుగా సాగాయి. దీంతో ప్రధాన మార్కెట్లు, వ్యాపార ప్రాంతాలు కొనుగోలుదారులతో కిక్కిరిశాయి. చిన్నారులు, యువతులు, మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొనడంతో జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది.

## అంగరంగ వైభవంగా శ్రీ సంతోషిమాత జన్మదిన వేడుకలు

**బాన్సువాడ, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని బాన్సువాడ పట్టణంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో అమ్మవారి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్యామ్‌రావు కులకర్ణి, సావేల పురుషోత్తమ శర్మ, జపాల చంద్రశేఖర్ శర్మ ఆధ్వర్యంలో సామూహిక పంచామృత అభిషేకం, హోమం, ఊయల సేవ, పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ వేడుకల్లో బాన్సువాడ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉమ్మడి మండల స్థాయి బ్యాంకర్ల సమావేశం

**నిర్మల్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో 2026--27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికి సంబంధించి ఉమ్మడి మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్‌గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రైతు రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డుల పునరుద్ధరణ, స్వయం సహాయక సంఘాల బ్యాంకు అనుసంధానం, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన, ముద్రా, పీఎం స్వనిధి, సూక్ష్మ ఆహార పరిశ్రమల పథకాల అమలు తీరుపై బ్యాంకర్లు, అధికారులకు వివరించారు. విద్యార్థుల ఉపకార వేతనాలు సకాలంలో ఖాతాల్లో జమ అయ్యేలా కొత్త బ్యాంకు ఖాతాల ప్రారంభాన్ని వేగవంతం చేయాలని సూచించారు.



సుమారు 2 వేల కొత్త ఖాతాలను త్వరగా తెరవాలని బ్యాంకు మేనేజర్లను ఆదేశించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# పెండింగ్ భూసమస్యల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పెండింగ్‌లో ఉన్న భూసమస్యల దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తులను సమీక్షించారు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయి విచారణను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. నిబంధనల ప్రకారం దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఆధారాలు లేని దరఖాస్తులను తిరస్కరించే సమయంలో కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే బృందాలు సమన్వయంతో




పనిచేసి భూవివాదాల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

# ఖేలో ఇండియా వూషూ శిక్షణ కేంద్రంలో క్రీడా సందడి

**నిర్మల్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని భైంసాలోని ఖేలో ఇండియా వూషూ శిక్షణ కేంద్రంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. కోచ్ సాయికృష్ణ సమన్వయంతో జరిగిన పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.విజేతలకు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ రజిత పతకాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడమే జాతీయ క్రీడా దినోత్సవం లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ క్రీడలు, వ్యాయామానికి సమయం కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ముగ్ధం విక్రమ్,



ప్రకాష్ పాటిల్, ఉప్పు రవీందర్, శ్రీ సాయినాథ్ తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఖేలో ఇండియా వూషూ శిక్షణ కేంద్రం క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడాభిమానులు, ప్రజాప్రతినిధులు, క్రీడా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ‘సత్యశోధక’ నాటిక

**పూలే దంపతుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**టేకులపల్లి, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
టేకులపల్లి సింగరేణి కాలనీ సీఈఆర్ క్లబ్‌లో శుక్రవారం సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ‘సత్యశోధక’ నాటికను ప్రదర్శించారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర, సామాజిక సంస్కరణల ఆధారంగా రూపొందించిన ఈ నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. కార్యక్రమానికి కోయగూడెం పీవో మాధవరావు, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ విద్య, సమానత్వం, మహిళా సాధికారత కోసం పూలే దంపతులు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. వారి ఆశయాలను నేటి తరానికి తెలియజేయడంలో సాంస్కృతిక కార్యక్రమాలు కీలకమని పేర్కొన్నారు. నాటికలో పూలే దంపతుల సామాజిక పోరాటం, మహిళా విద్య కోసం చేసిన కృషిని కళాకారులు చక్కగా



ప్రదర్శించారు. కార్యక్రమానికి సింగరేణి అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ నెల 29న జీకే కాలనీ సీఈఆర్ క్లబ్‌లో ‘సంఘం శరణం గచ్ఛామి’, 30న ఇల్లందు కమ్యూనిటీ హాల్‌లో ‘సత్యశోధక’ నాటికలను ప్రదర్శించనున్నట్లు అధికారులు తెలిపారు.

# రాఖీ పండుగ రోజు అక్కాచెల్లెళ్లకు అండగా హీరో సంజోష్

**ములుగు, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
రాఖీ పౌర్ణమి సందర్భంగా హీరో సంజోష్ శ్రీమాత బ్లైండ్ ఫౌండేషన్‌కు చెందిన అమ్మాయిలతో రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి గ్యాస్ స్టవ్‌ను బహూకరించడంతో పాటు భోజనాలు ఏర్పాటు చేశారు. ఇకపై వారిని తన చెల్లెళ్లుగా భావిస్తూ అవసరమైన సమయంలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ఫౌండేషన్ విద్యార్థులకు భోజనాలు, ఫ్రిజ్ అందించడంతో పాటు మొబైల్ ఐ క్యాంపుల ద్వారా 250 మందికి క్యాటరాక్ట్ శస్త్ర చికిత్సలు, 118 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించినట్లు తెలిపారు. ముగ్గురు విద్యార్థుల చదువు బాధ్యతను కూడా



స్వీకరించారు. సంజోష్ సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

## పత్తి చెట్టుకు రాఖీ కట్టి అభిమానం చాటుకున్న బానోత్ రవి



**టేకులపల్లి, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
రక్షాబంధన్ సందర్భంగా పత్తి పంటపై తనకున్న అభిమానాన్ని బానోత్ రవి వినూత్నంగా చాటుకున్నారు. మొక్కంపాడు తండాలో రైతు గవాస్కర్‌తో కలిసి తాము సాగు చేస్తున్న పత్తి చేనులోని పత్తి మొక్కకు రాఖీ కట్టారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రైతు కష్టానికి ప్రతీకగా నిలిచే పంటను గౌరవించాలనే సందేశంతోనే పత్తి మొక్కకు రాఖీ కట్టినట్లు తెలిపారు. రైతు--పంట--సమాజం మధ్య ఉన్న అనుబంధాన్ని చాటిన ఈ కార్యక్రమం స్థానికంగా ఆకట్టుకుంది.



## దైద రవీందర్‌కు రాఖీ కట్టిన ఎమ్మెల్యే రాగమయి

**నకిరేకల్, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
రాఖీ పౌర్ణమి సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సోదర--సోదరీమణుల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా రవీందర్‌ను సోదరుడిగా భావిస్తూ రాఖీ కట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాగమయి రవీందర్‌కు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఎల్లారెడ్డి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**ఎల్లారెడ్డి, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రాఖీ పౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు విద్య రవికుమార్ ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమంలో వైదిక పురోహితుల ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించి గాయత్రీ జంధ్యాల ధారణ కార్యక్రమం చేపట్టారు. అనంతరం మహిళా కమిటీ ఆధ్వ ర్యంలో పద్మశాలి కులబాంధవులకు రాఖీలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్య దర్శి పద్మ కాశీరాం, కోశాధికారి గూడ రామకృష్ణ, పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువ కవి సింగీతం సంతోష్‌కుమార్‌కు ‘రాఖీ తేజము’ బిరుదు

**ఎల్లారెడ్డి, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కవితా పోటీల్లో ఎల్లారెడ్డికి చెందిన యువ కవి సింగీతం సంతోష్‌కుమార్ ప్రతిభ కనబరిచారు. ‘రాఖీ పౌర్ణమి’ అంశంపై నిర్వహించిన కవితా పోటీలో ప్రతిభకు గుర్తింపుగా ఆయనకు ‘రాఖీ తేజము’ బిరుదుతో పాటు ప్రశంసాపత్రం ఆన్‌లైన్ ద్వారా అందించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు, కవులు, కళాకారులు, అభిమానులు సంతోష్‌కుమార్‌ను అభినందించారు.



## టీఆర్ఎస్‌లో చేరిన బోనాల్ గ్రామ మహిళలు



**ఎల్లారెడ్డి, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
లింగంపేట్ మండలం బోనాల్ గ్రామానికి చెందిన పలువురు మహిళలు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ఎదురుగట్ల సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో కమ్మరి సావిత్రి, నీల సరిత, వడ్ల శ్రీజ, కట్టికె రాజేశ్వరి తదితరులు పార్టీలో చేరగా, వారికి సంపత్‌గౌడ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోకల సాయిరాం మండల యూత్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు జైల్ సింగ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,గోవర్ధన్ రెడ్డి, బోనల్ గ్రామ అధ్యక్షుడు లక్ష్మయ్య.మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బ్యాగరి సాయిలు. మండల నాయకులు పరంధాములు.శేఖర్.సెక్రటరీ మహేందర్, బుర్ర కృష్ణ గౌడ్.రవి తదితరులు పాల్గొన్నారు

## చూపు కోసం పోరాడుతున్న బాలికకు నయీం చేయూత

**ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి రూ.5 వేల సాయం**



**వేములవాడ, ఆగస్టు 28 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కంటి చూపు సమస్యతో బాధపడుతున్న బాలిక కుటుంబానికి సామాజిక సేవకుడు మహమ్మద్ నయిమోద్దీన్ (నయీం) ఆర్థిక సహాయం అందించారు. వేములవాడ సాయినగర్‌కు చెందిన జూబియా తబస్సుం కంటి సమస్యతో బాధపడుతుండగా, చికిత్స ఖర్చులు భరించలేక కుటుంబం ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న నయీం వారిని పరామర్శించారు. తక్షణ సాయంగా రూ.5 వేల నగదు అందించి, బాలిక చికిత్సకు భవిష్యత్తులోనూ తనవంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఆపదలో అండగా నిలిచిన నయీంకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మత పెద్దలు, మాజీ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎస్.కె. చాంద్ పాషా

**జూలూరుపాడు, ఆగస్టు 28 (తెలంగాణ వాణి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఏఐవైఎఫ్ జిల్లా మహాసభల్లో జూలూరుపాడు మండలానికి చెందిన ఎస్.కె. చాంద్ పాషాను జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చాంద్ పాషా మాట్లాడుతూ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని, నిరుద్యోగ భృతి అందించాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ కీలక ద్వైపాక్షిక, బహుపాక్షిక సమావేశాలకు సిద్ధమవుతున్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిజిస్థాన్‌లో మోదీ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగే 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను నేతలిద్దరూ సమగ్రంగా సమీక్షించనున్నారని విదేశాంగ శాఖ వెల్లడించింది. కిర్గిజ్ అధ్యక్షుడు సాదిర్ జాపరోవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు బిష్కెక్ నగరంలో ఎస్‌సీవో సదస్సుకు మోదీ హాజరవుతారు. చివరి రోజు ఆయన ప్లీనరీలో ప్రసంగిస్తారు. ఆరో 'వరల్డ్ నోమాడ్ గేమ్స్' ప్రారంభోత్సవ వేడుకల్లోనూ ఇతర ఎస్‌సీవో దేశాల నేతలతో కలిసి మోదీ పాల్గొంటారు. కిర్గిజ్‌స్థాన్ పర్యటనకు ముందు 29, 30 తేదీల్లో మోదీ ఉజ్బెకిస్థాన్‌లో పర్యటిస్తారు. పుతిన్?తో జరిగే భేటీలో భారత్?- రష్యా ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించే అవకాశం ఉంది. ఇరు దేశాల మధ్య సహకారం, పరస్పర ప్రయోజనాలు, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై నేతలు సమీక్ష నిర్వహించనున్నట్లు విదేశాంగ శాఖ కార్యదర్శి సీబీ జార్జ్ తెలిపారు. అలాగే ఇతర దేశాల నేతలతోనూ మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. ఆయా నేతల సమయానుకూలత, అందుబాటును బట్టి సమావేశాల షెడ్యూల్ ఖరారు చేయనున్నట్లు వెల్లడించారు.

**ముందుగా ఉజ్బెకిస్థాన్‌కు మోదీ**

కిర్గిజిస్థాన్ పర్యటనకు ముందు ప్రధాని మోదీ ఆగస్టు 29, 30 తేదీల్లో ఉజ్బెకిస్థాన్‌లో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు తాష్కెంట్‌కు వెళ్లనున్నారు. ఇది ఉజ్బెకిస్థాన్‌లో మోదీకి నాలుగో పర్యటన కాగా, ద్వైపాక్షిక పర్యటనగా రెండోసారి వెళ్లడం. తాష్కెంట్‌లో మిర్జియోయెవ్‌తో మోదీ ప్రతినిధి స్థాయి చర్చలు నిర్వహించనున్నారు. భారత్-ఉజ్బెకిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ చర్చల ప్రధాన ఉద్దేశం. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలు వంటి అంశాలపై ఇరు నేతలు చర్చించనున్నారు.

**దాదాపు 100 కోట్ల డాలర్ల వాణిజ్యం, పెట్టుబడులు**

భారత్-ఉజ్బెకిస్థాన్ మధ్య ఆర్థిక సంబంధాలు క్రమంగా విస్తరిస్తున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విలువ కలిపి దాదాపు 100 కోట్ల డాలర్లకు చేరినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. కీలక ఖనిజాలు, ఔషధాలు, విద్య, సమాచార సాంకేతికత, ఆరోగ్య రంగాల్లో ఇరు దేశాలు సహకరిస్తున్నాయి. ఉజ్బెకిస్థాన్‌లో ప్రస్తుతం 16 వేలకు పైగా భారతీయ విద్యార్థులు చదువుతున్నారని అధికారులు తెలిపారు. అక్కడ నాలుగు భారతీయ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు కూడా ఉన్నాయి. ఔషధాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, వినోద పార్కులు, విద్య తదితర రంగాల్లో భారతీయ పెట్టుబడులు ఉన్నాయి.

**'వికసిత్ భారత్-2047'పై చర్చ**

మోదీ, మిర్జియోయెవ్ సమావేశంలో భారత్ ప్రతిపాదిస్తున్న 'వికసిత్ భారత్-2047', ఉజ్బెకిస్థాన్ అభివృద్ధి లక్ష్యం 'ఉజ్బెకిస్థాన్-2030' మధ్య సహకారానికి సంబంధించిన అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. వాణిజ్యం, పెట్టుబడులు, కీలక ఖనిజాలు, ఆరోగ్య రంగం, విద్య, అంతరిక్షం, సాంకేతికత, సంస్కృతి, వ్యాపార సంబంధాలు వంటి కొత్త రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచుకోవడంపై ఇరు దేశాలు దృష్టి సారించనున్నాయి. తాష్కెంట్‌లో శాస్త్రి మెమోరియల్, తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని సందర్శించనున్నారు. ఉజ్బెక్ అధ్యక్షుడు మోదీ గౌరవార్థం ఏర్పాటు చేసే విందులోనూ ప్రధాని పాల్గొంటారు. ఎస్‌సీఓలో ప్రస్తుతం 10 సభ్య దేశాలు ఉన్నాయి. ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదం వంటి సవాళ్లను ఎదుర్కోవడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. కాలక్రమేణా వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, కనెక్టివిటీ, సాంకేతికత తదితర రంగాలకు కూడా సహకారం విస్తరించింది.

# భారత అథ్లెట్ల నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందా



యువతను పాడుచేస్తున్న డ్రగ్స్ వ్యసనానికి వ్యతిరేకంగా పోరాడటంలో క్రీడలు ఒక అద్భుతమైన ఆయుధంగా పనిచేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. క్రీడలు జీవితాలను ఎలా మార్చగలవో చెప్పడానికి మన పారా అథ్లెట్లు ఒక ఉదాహరణ అని, వారి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని అన్నారు. క్రీడల పట్ల తన దృక్పథం కేవలం పతకాలు సాధించడం మాత్రమే కాదని, దేశ నిర్మాణ ప్రక్రియలో వాటిని ఒక అంతర్భాగంగా మార్చడమేనని పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన ఖేలో ఇండియా డైలాగ్?లో మోదీ వర్చువల్?గా పాల్గొని మాట్లాడారు. ఇందులో వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది క్రీడాకారులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

"ఒలింపిక్స్‌లో అనేక రకాల క్రీడలు ఉంటాయి. కానీ భారతీయ జట్లు వాటిలో కనీసం సగం విభాగాల్లో కూడా పాల్గొనడంలేదు. ఇదొక చేదు నిజం. ఎందుకంటే, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మొత్తం 32 క్రీడా విభాగాలలో భారత్ కేవలం 16 విభాగాల్లో మాత్రమే పాల్గొంది. మొత్తం పతకాల సంఖ్యలో గణనీయమైన భాగానికి మనం పోటీనే పడటం లేదు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాలు క్రీడల్లో పతకాలు సాధిస్తుంటే, మనం కనీసం వాటిలో పాల్గొనడం కూడా లేదు. పతకాల సంఖ్యను పెంచుకోవాలంటే సంబంధిత క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలి. ఇటీవల నిర్వహించిన కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత్?కు పతకాలు తెచ్చిపెట్టే బ్యాడ్మింటన్, హాకీ, క్రికెట్, రెజ్లింగ్ వంటివి లేకపోవడం ఈ సమస్య మరింత స్పష్టంగా కనిపించింది. మొత్తం 10 క్రీడలకు గాను ఆరు పారా-క్రీడా ఈవెంట్లలో మాత్రమే భారత్ పాల్గొంది. అయినప్పటికీ, 13 స్వర్ణాలు, 17 రజతాలు, తొమ్మిది కాంస్య పతకాలతో పాయింట్ల పట్టికలో భారత్? నాలుగో స్థానంలో నిలిచింది."

**'యువ ప్రతిభను గుర్తించాలి'**

ఆరోగ్యకరమైన సమాజానికి క్రీడా స్ఫూర్తి చాలా ముఖ్యమని, అయితే, మైదానంలోకి అడుగుపెట్టకుండా ఆ స్ఫూర్తిని అలవర్చుకోవడం చాలా కష్టమని మోదీ అన్నారు. విజేతలుగా ఎలా నిలవాలో నేర్పడమే కాకుండా, మంచి పోటీదారులుగా ఎలా ఎదగాలో క్రీడల నుంచి నేర్చుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. 2036 ఒలింపిక్స్ కోసం ఇప్పటి నుంచే అథ్లెట్లను సిద్ధం చేయాలని మోదీ పిలుపునిచ్చారు. గతంలో నిర్వహించిన ఒలింపిక్స్ పోటీల్లో భారత్? నుంచి చాలా తక్కువ జట్లు పాల్గొన్నారని చెప్పారు. "2036 ఒలింపిక్స్ భారతదేశంలోనే జరగాలని మేం నిర్ణయించుకున్నాం. ఈ నేపథ్యంలో వివిధ క్రీడాంశాలపై భారత్? దృష్టి సారించాల్సిన అవకాశం ఉంది. 2036 ఒలింపిక్స్ సన్నద్ధతలో భాగంగా, ముఖ్యంగా ప్రస్తుతం ఐదు, 10 లేదా 15 ఏళ్ల వయస్సు ఉన్న యువ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రతి గ్రామం, నగరం, పాఠశాలలో ప్రతిభాన్వేషణ కార్యక్రమాన్ని నిర్వహిస్తాం" అని మోదీ తెలిపారు.

**'వారికి ప్రభుత్వ మద్దతు ఉంటుంది'**

అయితే, క్రీడల్లో పాల్గొనేందుకు అభ్యర్థులకు అవసరమైన మద్దతును ప్రభుత్వం తప్పక అందిస్తుందని మోదీ హామీ ఇచ్చారు. 21వ శతాబ్దపు ఆధునిక క్రీడా వ్యవస్థను (ఎకోసిస్టమ్) రూపొందించడానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆ దిశగా క్రీడా విశ్వవిద్యాలయాల నుంచి ఆధునిక శిక్షణా కేంద్రాల వరకు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. 80 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి తాను చేసిన ప్రసంగాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. ఆ ప్రసంగంలో భారతదేశ క్రీడా భవిష్యత్తుపై తన దార్శనికతను వివరించారు. దేశ క్రీడా బలాన్ని యువ శక్తితో మేళవించి, దానిని దేశ నిర్మాణానికి మళ్లించడమే ప్రధాన లక్ష్యమని మోదీ పేర్కొన్నారు.

# 400 మందితో భారత్‌కు జిన్‌పింగ్



**న్యూఢిల్లీ :** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ వచ్చే నెల 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు భారత్‌కు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 400 మంది అధికారుల భారీ ప్రతినిధి బృందంతో ఆయన రానున్నట్లు సమాచారం. 2020 నాటి సరిహద్దు వివాదాల తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపరిచే దిశగా.. ఇది ఓ కీలక పరిణామంగా మారనుంది. అదే సమయంలో భారత జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సరిహద్దు చర్చల నిమిత్తం బీజింగ్‌లో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.బ్రిక్స్ సదస్సు కోసం షీ జిన్‌పింగ్ వెంట దాదాపు 400 మంది సభ్యులతో కూడిన భారీ ప్రతినిధి బృందం భారత్‌కు రానున్నట్లు సమాచారం. 2019 నాటి పర్యటనతో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపు కావడం గమనార్హం. ప్రస్తుతం చైనా అధికారులు ఢిల్లీలో హోటళ్ల కేటాయింపులు, భద్రతా ప్రోటోకాల్‌లను ఆఖరి దశలో సమీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. సదస్సు కేవలం బ్రిక్స్ ఎజెండా కోసమే కాకుండా భారత్-చైనాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ సంకేతంగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఒకవైపు షీ జిన్‌పింగ్ రాకపై సన్నాహాలు జరుగుతుండగానే.. మరోవైపు భారత జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సోమవారం చైనా రాజధాని బీజింగ్‌కు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం వెళ్లిన డోభాల్.. మంగళవారం జరిగే రెండు దేశాల ప్రత్యేక ప్రతినిధుల సమావేశంలో పాల్గొని సుదీర్ఘ సరిహద్దు వివాదాలపై చర్చించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా చైనా విదేశాంగ మంత్రి, జాతీయ భద్రతా సలహాదారు వాంగ్ ఈ తో కూడా ఆయన ద్వైపాక్షిక సమావేశం కానున్నారుభారత్-చైనా మధ్య హిమాలయ ప్రాంతంలో 3,800 కిలో మీటర్ల మేర సరిహద్దు వివాదం కొనసాగుతోంది. 2020లో జరిగిన గల్వాన్ లోయ ఘర్షణల్లో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో ఇరు దేశాల మధ్య శాంతి వాతావరణం పూర్తిగా దెబ్బతింది. ఆ తర్వాత నాలుగేళ్ల మిలిటరీ సైనిక చర్చల ఫలితంగా 2024 అక్టోబర్ నాటికి ఒప్పందం కుదిరింది. అయితే జూలై చివర్లో సరిహద్దు వద్ద మళ్లీ సైనికులు ఎదురెదురుపడటంతో.. సరిహద్దుల్లో పూర్తి శాంతి పునరుద్ధరణే దౌత్య సంబంధాలకు ప్రాతిపదిక అని భారత్ ఇటీవల స్పష్టం చేసింది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠినమైన వాణిజ్య విధానాల నేపథ్యంలో.. భారత్, చైనా రెండూ బ్రిక్స్ వేదికగా పరస్పర సహకారాన్ని పెంచుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. షీ జిన్‌పింగ్ చివరి పర్యటన నిర్ణయం ఇంకా పూర్తిగా ఖరారు కావాల్సి ఉన్నప్పటికీ.. బీజింగ్ మాత్రం భారత్ నిర్వహిస్తున్న ఈ సదస్సుకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.

## 'ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్యనే మరో 25 ఏళ్లు పాటు కొనసాగించాలి'

### -డీలిమిటేషన్‌పై మోదీకి ఖర్గే లేఖ



దేశ రాజకీయాల్లో కీలకమైన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వానికి కీలక ప్రతిపాదనలు చేశారు. డీలిమిటేషన్‌కు సంబంధించి ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రతిపాదనలను అన్ని రాజకీయ పార్టీలతో పంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. దీనిపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ప్రధాని మోదీకి లేఖ రాశారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని అన్నారు. ప్రస్తుత లోక్?సభలోని సభ్యుల సంఖ్యను 25 ఏళ్ల పాటు యథాతథంగా ఉంచాలని డిమాండ్ చేశారు. 'లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కాంగ్రెస్ వైఖరి స్పష్టంగా ఉంది. ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 స్థానాల సంఖ్యను మరో 25 ఏళ్లపాటు కొనసాగించాలి. అంతేకాకుండా రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్యలోనూ మరో 25 ఏళ్లపాటు మార్పులు చేయకూడదు. దీంతో పాటు 2029 లోక్‌సభ ఎన్నికల నుంచే మహిళలకు మూడో వంతు రిజర్వేషన్ అమలు చేయాలి. డీలిమిటేషన్‌తో పాటు మహిళా రిజర్వేషన్ అంశం కూడా దేశ రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యమున్న అంశం. ప్రభుత్వం వద్ద ఉన్న డీలిమిటేషన్ ప్రతిపాదనలను అన్ని పార్టీలతో చర్చించాలి. వాటిని అధ్యయనం చేసేందుకు రాజకీయ పార్టీలు, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన సమయం ఇవ్వాలి' అని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు. జులై 16న కూడా ఇదే అంశంపై ప్రధానికి లేఖ రాసినట్లు ఖర్గే గుర్తుచేశారు. డీలిమిటేషన్‌పై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని అప్పుడే కోరినట్లు తెలిపారు. అయితే ఇప్పుడు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి టీవీ ఇంటర్వ్యూలో ప్రత్యేక పార్లమెంట్ సమావేశం నిర్వహించే అవకాశం ఉందని చెప్పడంతో మరోసారి ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. డీలిమిటేషన్ వంటి కీలకమైన అంశంపై కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా విస్తృతంగా చర్చించాలని ఖర్గే కోరారు. ఈ విషయంలో ఏకాభిప్రాయం కోసం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని అన్నారు. ఏప్రిల్ 16, 17 తేదీల్లో చేసినట్లుగా మరోసారి ఈ ప్రక్రియను బుల్డోజ్ చేయడానికి ప్రయత్నించవద్దని ప్రధాని మోదీని ఉద్దేశించి ఖర్గే వ్యాఖ్యానించారు.

**మహిళా రిజర్వేషన్‌పైనా కాంగ్రెస్ పట్టుబట్టు**

లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్? కల్పించాలన్న అంశాన్ని కాంగ్రెస్? గతంలోనూ ప్రస్తావించింది. ఈ నెల ప్రారంభంలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఈ డిమాండ్లను పునరుద్ఘాటించాయి. డీలిమిటేషన్?కు సంబంధించిన అంశాలతో ముడిపెట్టి మహిళ రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలన్న ప్రధాని విజ్ఞప్తిని కాంగ్రెస్ గతంలో విమర్శించింది. మహిళ రిజర్వేషన్ పేరుతో ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తోందని ఆరోపించింది.

**ఏప్రిల్‌లో బిల్లుకు ఎదురుదెబ్బ**

2026 బడ్జెట్ సమావేశాల్లో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఎదురుదెబ్బ తగిలింది. ఏప్రిల్ 17న జరిగిన ఓటింగ్‌లో మొత్తం 528 మంది ఎంపీలు పాల్గొన్నారు. వారిలో 298 మంది బిల్లుకు అనుకూలంగా, 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలోని ఓట్లలో మూడింట రెండు వంతుల మద్దతు అవసరం. అంటే 352 ఓట్లు రావాల్సి ఉండగా, అనుకూలంగా 298 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇక పార్లమెంట్ వర్షాకాల? సమావేశాలు నిరవధిక వాయిదా రెండు వారాలపైగా అవుతున్న ఇంతవరకు ప్రొరోగ్?పై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మహిళ రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్‌పై కేంద్రం ఎలాంటి ప్రతిపాదన తీసుకొస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది.

## 'ఆపరేషన్ సిందూర్‌లో చైనా పాత్రపై గందరగోళం'

### - మాజీ జనూ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రశ్నలు

ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా- పాకిస్థాన్ మధ్య సైనిక సహకారంపై మాజీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రశ్నలు వర్షం కురిపించింది. గతంలో డిప్యూటీ చీఫ్? ఆఫ్? ఆర్మీ స్టాఫ్? లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ చేసిన వ్యాఖ్యలకు, తాజాగా అనిల్ చౌహాన్ చెప్పిన అంశాలకు పొంతన లేదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ మేరకు గతేడాది రాహుల్ సింగ్ చేసిన వ్యాఖ్యలు, తాజాగా అనిల్ చౌహాన్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను జైరాం రమేశ్ ఎక్స్?లో షేర్ చేశారు. చైనా- పాక్ సైనిక సహకారంపై భిన్నమైన వాదనలు ఎందుకు వినిపిస్తున్నాయని ప్రశ్నించారు. 2025 జులై 4న లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ ఆపరేషన్ సిందూర్ సమయంలో చైనా-పాకిస్థాన్ మధ్య ఉన్న సహకారం గురించి తీవ్రంగా ప్రస్తావించారని జైరాం రమేశ్ గుర్తుచేశారు. అయితే 2026 ఆగస్టు 25న మాజీ సీడీఎస్ అనిల్ చౌహాన్ చేసిన వ్యాఖ్యలు అందుకు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. ఇక్కడ ఏం జరుగుతోంది కథనాన్ని మార్చేందుకు ఏదైనా లోతైనా ప్రణాళిక ఉందా దేశ ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చైనాతో సంబంధాల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై కూడా ఆయన విమర్శలు చేశారు. చైనా విషయంలో మోదీ ప్రభుత్వం రాజీ ధోరణిని అనుసరిస్తోందా? అన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు.

**'చైనా పాక్‌కు అన్ని విధాలా సహకరించింది'**

2025లో లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ చేసిన వ్యాఖ్యలను జైరాం రమేశ్ ప్రస్తావించారు. మే 7 నుంచి 10 వరకు భారత్-పాకిస్థాన్ మధ్య జరిగిన ఘర్షణను చైనా ఆయుధ వ్యవస్థలను పరీక్షించుకునే 'లైవ్ ల్యాబ్'గా ఉపయోగించుకుందని ఆయన అప్పట్లో వ్యాఖ్యానించారు. పాకిస్థాన్‌కు చైనా అన్ని విధాలా మద్దతు అందించిందని, తుర్కియే కూడా ఆయుధ సామగ్రిని సరఫరా చేసిందని ఆయన పేర్కొన్నారు. పాక్ ముందుండి పోరాడుతున్నప్పటికీ, చైనా, తుర్కియే మద్దతుతో భారత్ ఒకేసారి కనీసం ముగ్గురు ప్రత్యర్థులను ఎదుర్కొందని తెలిపారు. పాకిస్థాన్ సైన్యానికి చైనా ఉపగ్రహాల ద్వారా భారత సైనిక మోహరింపులపై సమాచారం అందిందని కూడా రాహుల్ సింగ్ అప్పట్లో పేర్కొన్నట్లు గుర్తు చేశారు.

అయితే తాజాగా అనిల్ చౌహాన్ దీనిపై భిన్నమైన వివరణ ఇచ్చారు. పాకిస్థాన్ వద్ద ఉన్న సైనిక ప్లాట్?ఫామ్?ల్లో దాదాపు 70 నుంచి 80 శాతం చైనా తయారీకి చెందినవేనని తెలిపారు. విదేశీ ఆయుధ వ్యవస్థలను ఒక దేశం కొనుగోలు చేసినప్పుడు వాటి నిర్వహణ, మరమ్మతులు, సాంకేతిక సేవల కోసం ఆయా తయారీ సంస్థల ప్రతినిధులు అక్కడ ఉండటం సాధారణమేనని వివరించారు. యుద్ధ సమయంలో ఆయుధ వ్యవస్థలు పనిచేసేలా చూసే బాధ్యత ఆయా సంస్థలపై ఉంటుందని చెప్పారు. పాకిస్థాన్‌లో చైనా ఆయుధ తయారీ సంస్థల ప్రతినిధులు ఉండటం విషయాన్ని చైనా కూడా అంగీకరించిందని, ఇందులో కొత్త విషయం ఏమీ లేదని చౌహాన్ అన్నారు. ఇదే విధంగా భారత్‌లోనూ రష్యా, ఫ్రాన్స్, ఇజ్రాయెల్‌కు చెందిన ఆయుధ సంస్థల ప్రతినిధులు తమ పరికరాల నిర్వహణ కోసం ఉండే అవకాశం ఉందని వివరించారు.

# రెండో టెస్ట్‌లో టీమిండియాకు అనూహ్య ఫలితం

- శ్రీలంక ఆటగాడు సోనాల్ దినుషా అజేయ శతకం
- శ్రీలంకతో డ్రాగా ముగిసిన రెండో టెస్ట్
- టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం
- శ్రీలంకతో రెండో టెస్ట్‌లో టీమిండియాకు అనూహ్య



ఫలితం ఎదురైంది. విజయం ఖాయమనుకున్న మ్యాచ్ డ్రాగా ముగిసింది. సోనాల్ దినుషా(264 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 133 నాటౌట్) అజేయ శతకంతో టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసాడు. మరోవైపు ఓటమి తప్పదనుకున్న మ్యాచ్‌లో సోనాల్ దినుషా, టెయి-ంలెండర్ల అద్వితీయమైన బ్యాటింగ్ ప్రదర్శనతో శ్రీలంక డ్రాతో గట్టెక్కింది. దాంతో ఈ రెండు టెస్ట్‌ల సిరీస్‌ను భారత్ 1-0తో కైవసం చేసుకుంది. 229/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌ను 154 ఓవర్లలో 429/9 స్కోర్ వద్ద డ్రా చేసింది. రెండో ఇన్నింగ్స్ ఆడేందుకు తగిన ఓవర్లు లేకపోవడంతో.. శుభ్‌మన్ గిల్ షేక్ హ్యాండ్ ఇచ్చి డ్రాకు అంగీకరించాడు. సోనాల్ దినుషా అజేయ శతకంతో పాటు పసింధు సూర్యబండార(173 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 92), కామిందు మెండీస్(92 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో



55), కేశర నువాంత(150 బంతుల్లో 4 ఫోర్లతో 46) విలువైన పరుగులు చేశారు. భారత బౌలర్లలో మానవ్ సుతార్(3/121), రవీంద్ర జడేజా(3/94) మూడేసి వికెట్లు తీయగా.. ప్రసిధ్ కృష్ణ, మహమ్మద్ సిరాజ్, సారాన్ష్ జైన్ తలో వికెట్ తీసారు. తొలి సెషన్‌లోనే ఫలితం తేలుతుందని భారత్ భావించగా.. సోనాల్ దినుషా, కేశర నువాంత అడ్డుగోడగా నిలిచారు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచారు. 32 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన ఈ ఇద్దరూ.. తొలి సెషన్‌లో 100 పరుగులు జోడించారు. దాంతో శ్రీలంక 329/6 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో కేశర నువాంత ఔటవ్వడంతో ఏడో వికెట్‌కు నమోదైన 112 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే ప్రభాత్ జయసూర్య కూడా ఔటవ్వడంతో భారత శిభిరంలో ఆశలు చిగురించాయి. కానీ లాహిరు కుమారతో కలిసి సోనాల్ దినుషా ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. జిడ్డుగా ఆడిన ఈ జోడీ.. భారత బౌలర్ల సహనాన్ని దెబ్బతీసింది. 383/8 స్కోర్‌తో శ్రీలంక టీ బ్రేక్‌కు వెళ్లింది. ఆఖరి సెషన్‌లోనూ ఇదే ప్రదర్శనను కొనసాగించిన శ్రీలంక 400 పరుగుల మార్క్‌ను అందుకుంది. 196 బంతుల్లో దినూషా సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 90 బంతులాడిన లాహిరు కుమారను జడేజా ఔట్ చేసినా ఫలితం లేకపోయింది. అసితా ఫెర్నాండో(0 నాటౌట్) కలిసి దినుషా మరో 10 ఓవర్లు ఆడగా.. శ్రీలంక డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ వెంటనే షేక్ హ్యాండ్ ఇచ్చి డ్రాకు అంగీకరించాడు. వర్షం అంతరాయం, పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారడం, భారత ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం లోపించడం.. గిల్ సేన విజయాన్ని అడ్డుకున్నాయి.




## రవీంద్ర జడేజా చెత్త రికార్డ్..

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చెత్త రికార్డ్ నమోదు చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో అతి తక్కువ కాలంలో అత్యధిక నోబాల్స్ వేసిన ఆటగాడిగా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు. 2021 నుంచి టెస్ట్‌ల్లో జడేజా 88 నోబాల్స్ వేసాడు. శ్రీలంకతో రెండో టెస్ట్‌లో జడేజా మొత్తం నాలుగు నోబాల్స్ వేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో మూడు నోబాల్స్ వేసిన జడేజా.. రెండో ఇన్నింగ్స్‌లో ఒకటి వేసాడు. తొలి టెస్ట్‌లోనూ జడేజా నాలుగునో బాల్స్ వేసాడు. ఇన్నింగ్స్‌కు రెండు చొప్పున నోబాల్స్ సంధించాడు. ఇందులో ఒకటి ధనంజయ డి సిల్వాకు లైఫ్‌లైన్‌గా మారింది. దాంతో టెస్టు క్రికెట్‌లో ఒక స్పిన్నర్ అత్యధిక నో బాల్స్ వేసిన చెత్త రికార్డును జడేజా మూటగట్టుకున్నాడు. జడేజా తర్వాత రెండో స్థానంలో పాకిస్థాన్ స్పిన్నర్ నోమన్ అలీ ఉన్నాడు. రెండో టెస్ట్‌లో జడేజాతో సహా భారత బౌలర్లంతా 10 నోబాల్స్ వేసారు. అఫ్గానిస్థాన్(14) తర్వాత అత్యధిక నోబాల్స్ వేసిన జట్టుగా భారత జట్టు అప్రతిష్టను మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా గెలుపు ముంగిట నిలిచింది. 213 పరుగుల భారీ లోటుతో ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 72.4 ఓవర్లలో 6 వికెట్లకు 229 పరుగులు చేసింది. క్రీజులో కేశర నువాంత(3 బ్యాటింగ్), సోనాల్ దినుషా(7 బ్యాటింగ్) ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీతో ఆకట్టుకున్న సోనాల్ దినుషాను ఔట్ చేస్తే భారత విజయం లాంఛనం కానుంది. ప్రస్తుతం శ్రీలంక 16 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఆఖరి రోజైన గురువారం శ్రీలంకను వీలైనంత త్వరగా ఆలౌట్ చేస్తే భారత్ విజయం సులువు అవుతుంది.

# కొత్త గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా డ్రీమ్11




డ్రీమ్11 కొత్త దారిలోకి అడుగుపెట్టింది. రియల్ మనీ గేమింగ్, నగదు బహుమతులతో కూడిన ఫాంటసీ స్పోర్ట్స్ కాంటెస్టులను ఆపేసిన ఏడాది తర్వాత, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను కలిపే ప్లాట్‌ఫామ్‌గా మారిందని పీటీఐ వెల్లడించింది. ఇకపై డ్రీమ్11లో ప్రైజ్ మనీ ఉండదు. స్పోర్ట్స్ కంటెంట్, లైవ్ స్ట్రీమింగ్, స్కోర్లు, స్టాట్స్, కమ్యూనిటీ ఫీచర్లు, స్పోర్ట్స్ అనుభవాలు, సోషల్ కాంటెస్టులపై సంస్థ దృష్టి పెట్టనుంది. గురువారం డ్రీమ్11 ఈ మార్పును ప్రకటించింది. ఇంతకాలం ఫాంటసీ స్పోర్ట్స్‌పై ప్రధానంగా దృష్టి పెట్టిన ప్లాట్‌ఫామ్, ఇప్పుడు గ్లోబల్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌గా మారింది.

కొత్త ప్లాట్‌ఫామ్‌లో ఏఐకి ప్రధాన పాత్ర ఉండనుంది. యూజర్లు ఇష్టపడే స్పోర్ట్స్, లీగ్‌లు, టీమ్‌లు, ప్లేయర్ల ఆధారంగా వారికి నచ్చే కంటెంట్, అనుభవాలను వ్యక్తిగతంగా అందించనుంది. ప్రపంచవ్యాప్తంగా స్పోర్ట్స్ అభిమానులను ఒక కమ్యూనిటీగా కలపడం ద్వారా 'మేక్ స్పోర్ట్స్ బెటర్' అనే తమ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లాలని డ్రీమ్11 చెబుతోంది. కొత్త డ్రీమ్11లో ఒక్క క్రికెట్‌కే పరిమితం కాకుండా పలు రకాల స్పోర్ట్స్ అందుబాటులో ఉంటాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులను దృష్టిలో పెట్టుకుని ప్లాట్‌ఫామ్‌ను రూపొందిస్తున్నారు. యూజర్లు లైవ్ మ్యాచ్‌లు చూడొచ్చు. గత వారాంతంలో జరిగిన రేస్‌ను ఫాలో అవ్వొచ్చు. స్టాటిస్టిక్స్, కామెంటరీ చూడొచ్చు. స్పోర్ట్స్‌కు సంబంధించిన ప్రత్యేక అనుభవాలను బుక్ చేసుకోవచ్చు. స్నేహితులు, ఇతర స్పోర్ట్స్ అభిమానులతో కలిసి సోషల్ కాంటెస్టుల్లో పాల్గొనొచ్చు. డ్రీమ్11 సీఈఓ వైభవ్ కోకల్ మాట్లాడుతూ, తమ 30 కోట్ల మంది యూజర్లతో పనిచేసిన అనుభవం ద్వారా స్పోర్ట్స్ అభిమానులు కేవలం ఆటను మాత్రమే కోరుకోవడం లేదని చెప్పారు. వాళ్లు ఒక కమ్యూనిటీలో భాగంగా ఉండాలని కూడా కోరుకుంటున్నారని తెలిపారు. "దేశంలోని అత్యుత్తమ టెక్ టాలెంట్ మద్దతుతో, ఇండియాలో తయారై ప్రపంచం కోసం రూపొందించిన ఏఐ-ఫస్ట్ స్పోర్ట్స్ ఎంగేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను ఇప్పుడు నిర్మిస్తున్నాం" అని ఆయన చెప్పారు. గత ఏడాది ఆగస్టులో పార్లమెంట్ 'ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్, 2025'ను ఆమోదించిన తర్వాత డ్రీమ్11 తన రియల్ మనీ గేమింగ్ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాత ప్లాట్‌ఫామ్‌లో డబ్బులు చెల్లించి ఆడే కాంటెస్టులన్నింటినీ ఆపేసింది. కొత్త చట్టానికి అనుగుణంగా ఉచితంగా ఆడే సోషల్ గేమింగ్ మోడల్‌కు మారింది. మొత్తంగా చూస్తే, డ్రీమ్11 ఇకపై డబ్బులు గెలుచుకునే ఫాంటసీ స్పోర్ట్స్ యాప్‌గా కాకుండా, లైవ్ స్పోర్ట్స్, కంటెంట్, స్టాట్స్, కమ్యూనిటీ, సోషల్ కాంటెస్టులు, స్పోర్ట్స్ అనుభవాలను ఒకే చోట అందించే గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌గా తన కొత్త ప్రయాణాన్ని కొనసాగించనుంది.

# అభిషేక్ శర్మపై వేటు?

భారత పురుషుల క్రికెట్ జట్టు సెప్టెంబర్ 2026లో అఫ్గానిస్తాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 అంతర్జాతీయ సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్ కోసం అఫ్గానిస్తాన్ క్రికెట్ బోర్డు 15 మంది సభ్యులతో కూడిన తమ బలమైన జట్టును అధికారికంగా ప్రకటించింది. ఇందులో స్టార్ ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ దాదాపు రెండేళ్ల విరామం తర్వాత తిరిగి జట్టులోకి రావడం విశేషం. నవీన్ చివరిసారిగా డిసెంబర్ 2024లో అఫ్గానిస్తాన్ తరఫున అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. కాగా, భారత క్రికెట్ నియంత్రణ మండలి  వచ్చే నెలలో జరగనున్న ఈ సిరీస్ కోసం భారత జట్టును త్వరలోనే ప్రకటించనుంది. ఈ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఢిల్లీలోని ప్రసిద్ధ అరుణ్ జైట్లీ స్టేడియంలో సెప్టెంబర్ 13, 15 మరియు 17 తేదీల్లో జరగనుంది. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో ప్రమాదకరమైన జట్లను సైతం ఓడించే సత్తా ఉన్న అఫ్గానిస్తాన్‌ను టీమిండియా ఏమాత్రం తేలికగా తీసుకునే పరిస్థితి లేదు. మరోవైపు, ఈ సిరీస్ భారత ఆటగాళ్లకు రాబోయే ఏషియన్ గేమ్స్ 2026 సన్నాహకాల కోసం అత్యంత కీలకమైన వేదికగా ఉపయోగపడనుంది. భారత్ గత జూలైలో జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లో హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన మూడు మ్యాచ్‌లను క్లీన్ స్వీప్ చేసింది. అయితే అంతకుముందు ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో ఆడిన టీ20 సిరీస్‌లలో భారత్ ఒక్క మ్యాచ్ కూడా గెలవలేక తీవ్రంగా నిరాశపరిచింది. దీంతో సెలెక్టర్లు అఫ్గానిస్తాన్‌తో పోరు కోసం పటిష్టమైన సమతూకంతో కూడిన జట్టును ఎంపిక చేయాలని భావిస్తున్నారు. గతంలో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని అందుకున్న విధ్వంసకర బ్యాటర్ అభిషేక్ శర్మ ఇటీవలి కాలంలో తీవ్ర ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్నాడు. జింబాబ్వే పర్యటనతో పాటు, ఇంగ్లండ్‌తో జరిగిన సిరీస్‌లోనూ బ్యాట్‌తో రాణించడంలో విఫలమయ్యాడు. దీంతో అఫ్గానిస్తాన్ సిరీస్ నుంచి అతడిని తప్పించినా ఆశ్చర్యపోనక్కర్లేదని తెలుస్తోంది. అభిషేక్ శర్మ స్థానంలో కేరళకు చెందిన స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి వచ్చే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. ఐసీసీ టీ20 వరల్డ్ కప్ 2026లో 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు గెలుచుకున్న శాంసన్‌ను జింబాబ్వే సిరీస్‌కు ఎంపిక చేయకపోవడంపై అప్పట్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. తాజా సిరీస్‌తో అతను మళ్లీ మెయిన్ స్క్వాడ్‌లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది. భారత్ తరఫున టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన స్టార్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ఈ సిరీస్‌కు పునరాగమనం చేయడం ఖాయం. అయితే సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌ను సెలెక్టర్లు పరిగణనలోకి తీసుకుంటారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 2022 తర్వాత భువనేశ్వర్ భారత్ తరఫున మళ్లీ మ్యాచ్ ఆడలేదు. యితే ఐపీఎల్ 2026లో ఆర్సీబీ తరఫున అద్భుత స్వింగ్ బౌలింగ్‌తో మెరిసిన భువీ, ప్రస్తుతం యూపీ టీ20 లీగ్‌లోనూ నిలకడగా వికెట్లు తీస్తూ వార్తల్లో నిలుస్తున్నాడు. దీంతో అతడిని తిరిగి జాతీయ జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. త్వరలోనే బీసీసీఐ పూర్తి జట్టు వివరాలను ప్రకటించే అవకాశం ఉంది.



# ఐసీసీపై మండిపడ్డ స్టీవ్ వా



వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. వాస్తవానికి దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న ఈ 50 ఓవర్ల మెగా ఈవెంట్‌లో 14 జట్లు తలపడాల్సి ఉంది. అయితే ఐసీసీ తీసుకున్న తాజా నిర్ణయంతో ప్రధాన టోర్నీలో కేవలం 12 జట్లే ఆడనున్నాయి. కొత్త ఫార్మాట్ ప్రకారం.. 12, 13, 14వ ర్యాంకుల్లో ఉన్న జట్లు ముందుగా క్వాలిఫైయింగ్ రౌండ్‌లో తలపడతాయి. అందులో నుంచి విజేతగా నిలిచిన ఒక్క జట్టు మాత్రమే మిగతా 12 ప్రధాన జట్లతో కలుస్తుంది. ఆ తర్వాత మొత్తం 12 జట్లను చెరో ఆరు జట్లతో రెండు గ్రూపులుగా విభజించి ప్రధాన టోర్నీని నిర్వహిస్తారు. ఐసీసీ తీసుకున్న ఈ ఫార్మాట్ మార్పు నిర్ణయంపై ఇప్పటికే అసోసియేట్ దేశాలైన స్కాట్లాండ్, నెదర్లాండ్స్ క్రికెట్ బోర్డులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఆగస్టులో ఈ రెండు బోర్డులు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఐసీసీ నిర్ణయం అసోసియేట్ దేశాల క్రికెట్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని, ఇటీవల కాలంలో ఆటను విస్తరించడానికి సాధించిన పురోగతిని దెబ్బతీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశాయి. "టోర్నమెంట్ ప్రారంభానికి 18 నెలల కంటే తక్కువ సమయం ఉన్న తరుణంలో, పురుషుల 50 ఓవర్ల ప్రపంచకప్ క్వాలిఫికేషన్ ప్రక్రియ, టోర్నమెంట్ ఫార్మాట్‌లో ఐసీసీ భారీ మార్పులు చేయడం తీవ్ర నిరాశ కలిగించింది. క్రికెట్ తన పరిధిని విస్తరించుకోవాలని, కొత్త ప్రేక్షకులను ఆకర్షించాలని చూస్తున్న తరుణంలో.. ఎదుగుతున్న చిన్న దేశాలకు అవకాశాలు తగ్గించడం అంతర్జాతీయ క్రీడా ప్రపంచానికి చాలా తప్పుడు సంకేతాన్ని పంపుతుంది" అని ఆ ప్రకటనలో పేర్కొన్నాయి.

# డిసెంబరులో లెగసీ



డిసెంబరులో విశ్వక్ సేన్ 'లెగసీ' థియేటర్స్‌కి రానుంది. విశ్వక్ సేన్ హీరోగా సాయి కిరణ్ దైదా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'లెగసీ'. ఏక్తా రాథోడ్ హీరోయిన్‌గా నటిస్న్?తన్నారు. యశ్వంత్ దగ్గుమాటి, సాయికిరణ్ రెడ్డి దైదా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం కొత్త షెడ్యూల్ మదనపల్లె పరిసర ప్రాంతాల్లో గురువారం ప్రారంభమైంది. విశ్వక్ సేన్ పాల్గొనగా కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. "మదనపల్లె, పరిసర ప్రాంతాల్లో నెల రోజుల షెడ్యూల్ ప్లాన్ చేశాం. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారు. అధికారం, కుటుంబం, ప్రేమ, ద్రోహం అంశాలతో సాగే ఈ కథలో ఒక వారసుడు ప్రమాదకరమైన ప్రపంచంలోకి అడుగుపెడతాడు. అతను తన తండ్రి గతానికి సంబంధించి దాగి ఉన్న నిజాలను ఎదుర్కొంటూ, శక్తివంతమైన ప్రత్యర్థులతో పోరాడుతూ తనపై పడిన వారసత్వపు భారాన్ని మోసే పరిస్థితిని ఎలా ఎదుర్కొన్నాడు? అన్నదే ఈ సినిమా కథనం" అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: గోవింద్ వసంత.

# దసరా కానుకగా 'రణబాలి'

1854-1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న పీరియాడిక్ పాన్ ఇండియా చిత్రం 'రణబాలి'. వివాహానంతరం అగ్ర కథానాయకుడు దేవరకొండ విజయ్, రష్మిక మందన్న కలిసి నటిస్తున్న ఈ చిత్రానికి రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రం విడుదల తేదీని గురువారం మేకర్స్ ప్రకటించారు. విజయదశమి కానుకగా అక్టోబర్ 16న 'రణబాలి' ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో విజయ్ దేవరకొండ చేతిలో కత్తితో ఫెరోషియస్‌గా కనిపిస్తున్నారు. ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి రచన: ప్రమోద్ తమ్మినేని, కెమెరా: నీరవ్ షా, జిష్ణు భట్టాచర్జీ, సంగీతం: అజయ్-అతుల్, సమర్పణ: గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ ఫిల్మ్స్.





# ఫోర్బ్స్ కవర్‌పై అల్లు అర్జున్..

## అరుదైన ఘనత దక్కించుకున్న టాలీవుడ్ యువ హీరో

## వివిధ రంగాల్లో ప్రభావం చూపిన 100మందిలో బన్నీ

'పుష్ప' ఫ్రాంచైజీతో దేశవ్యాప్తంగా తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకున్న అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ మరో అరుదైన ఘనతను సాధించారు. భారతదేశంలో వివిధరంగాల్లో ప్రభావం చూపిన 100మంది సెలబ్రిటీలతో రూపొందించిన ఫోర్బ్స్ ఇండియా 'షో స్టాపర్స్ 2026' ప్రత్యేక సంచిక కవర్‌పేజీపై ఆయన చోటు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ 'సినిమా విజయానికి కథే ప్రధానం. ఏ భాషా చిత్రానికైనా అదే సూత్రం వర్తిస్తుంది. మంచి కంటెంట్ ఉంటే భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులు ఆదరిస్తారు. ఆర్టిస్టుల స్టార్‌డమ్, ఇమేజ్ కంటే కథలో కొత్తదనం సినిమా విజయాన్ని నిర్ణయిస్తుంది' అని అల్లు అర్జున్ అభిప్రాయపడ్డారు. ఫోర్బ్స్ ఇండియా ప్రతీ ఏటా విడుదల చేసే ఈ జాబితాలో ఈసారి అల్లు అర్జున్‌తో పాటు అమితాబ్‌బచ్చన్, మోహన్‌లాల్, రజనీకాంత్, రామ్‌చరణ్, షారుఖ్‌ఖాన్, అమీర్‌ఖాన్, అక్షయ్‌కుమార్, ఏఆర్ రెహమాన్, దుల్కర్ సల్మాన్, రణ్‌వీర్‌సింగ్, రిషబ్‌శెట్టి, కల్యాణి ప్రియదర్శన్, కంగనారనౌత్ తదితరులు ఉన్నారు. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ 'రాకా' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే.

# ఇమేజ్ ను పక్కనబెడితే కనక వర్షమే!

ఒకప్పుడు సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాలంటే భారీ బడ్జెట్లు, వందల కోట్ల వ్యయంతో కూడిన విజువల్ ఎఫెక్ట్స్, స్టార్ హీరోల ఇమేజ్ మాత్రమే సరిపోతాయని భావించేవారు. కానీ కాలం మారుతున్న కొద్దీ ప్రేక్షకుల అభిరు చి కూడా మారుతోంది. ప్రస్తుతం ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడానికి భారీ హంగులు మాత్రమే సరిపోవని, తెరపై కనిపించే కథలో బలం ఉండాలని చిత్ర పరిశ్రమ స్పష్టంగా గ్రహిస్తోంది. ఈ కొత్త ట్రెండ్‌కు నిదర్శనంగా ఇటీవలి కాలంలో వచ్చిన అనేక సినిమాలు నిలుస్తున్నాయి. స్టార్ ఇమేజ్‌ను నమ్ముకోకుండా విభిన్నమైన కథాంశాలతో వస్తోన్న చిత్రాలకు బాక్సాఫీస్ వద్ద భారీ ఆదరణ లభిస్తోంది.



సమంత ప్రధాన పాత్రలో రిలీజ్ అయిన -మా ఇంటి



బంగారం-, అఖిల్ అక్కినేని నటించి -లెనిన్-, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన -కొరియన్ కనకరాజు-, మాస్ మహారాజా రవితేజ తాజా చిత్రం -ఇరుముడి- వంటి ప్రాజెక్టులు కొత్త కోణానికి అద్దం పడుతున్నాయి. ఈ చిత్రాలన్నీ సాధారణ ఇమేజ్ హంగులకు దూరంగా పూర్తిగా కంటెంట్ ... పాత్రల చుట్టూ తిరిగే కథాంశాలతో రూపుదిద్దుకున్నాయి. స్టార్ హీరోల ఇమేజ్, భారీ మార్కెట్ సమీకరణాలను పక్కన పెట్టి దర్శకుని విజన్‌ను నమ్మి చేసిన చిత్రాలివి. ప్రేక్షకులు కూడా రొటీన్ కమర్షియల్ ఫార్ములాను పక్కన పెట్టి కొత్తదనం ఉన్న కథలను ఎప్పుడూ ఆదరిస్తారని ఈ చిత్రాల ఫలితాలో మరోసారి నిరూపితమవుతోంది.ఇతర భాషల ప్రేక్షకులు సైతం బలమైన కంటెంట్ ఉన్న తెలుగు చిత్రాలకు బ్రహ్మరథం పడుతున్నారని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. భాషా భేదాలతో సంబంధం లేకుండా ఎమోషనల్ కనెక్ట్ ఉన్న సినిమాలను గ్లోబల్ ఆడియన్స్ రిసీవ్ చేసుకుంటున్న తీరు అద్భుతంగా ఉంది. దీంతో నిర్మాతలు కూడా భారీ బడ్జెట్ రిస్కుల కంటే కంటెంట్ బేస్డ్ సినిమాల వైపు మొగ్గు చూపడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇది తెలుగు పరిశ్రమ పరిధిని మరింత విస్తృతం చేస్తోంది.నటీనటులు కూడా రెగ్యులర్ ఇమేజ్ ట్రాప్ నుంచి బయటపడి విలక్షణమైన పాత్రలు చేయడానికి ఈ ట్రెండ్ ఎంతగానో దోహదపడుతోంది. ప్రయోగాత్మక చిత్రాలు సైతం కమర్షియల్‌గా మంచి విజయాలను నమోదు చేయొచ్చు ని నిరూపితమవుతుండటంతో దర్శక నిర్మాతల్లో కొత్త ఉత్సాహం వెల్లువెత్తుతోంది. భవిష్యత్ లో కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాల హవా మరింత ఎక్కువగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తానికి ఇమేజ్ కంటే కంటెంటే రాజు అనే నిజాన్ని టాలీవుడ్ మరోసారి బలంగా చాటి చెబుతోంది.భారీ బడ్జెట్ల ప్రయోగాలు విఫలమైన చోట బలమైన కథాంశాలు బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్నాయి. ఈ సరికొత్త ధోరణి ఇండియన్ సినిమా స్థాయిని మరింత పెంచి భవిష్యత్తులో మరిన్ని గొప్ప చిత్రాలు రావడానికి బాటలు వేస్తోందనడంలో

మృణాల్ ఠాకూర్ ఆకర్షణీయమైన ఎరుపు రంగు క్రాప్ టాప్ మరియు గులాబీ రంగు స్కర్ట్‌లో



Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com